జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


రంగారెడ్డి | గురువారం 23 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## మూడేళ్ల ముందు నుంచే

# ప్రచారం



- రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు
- ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు
- ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు.
- కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.
- ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు.
- మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు
- ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు

**ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి.**

**విజయవాడ**

ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు - మిగతా3లో





## టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్

- హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!
- ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం
- వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం

## డేటా సెంటర్లకు ఏపీలో అపారమైన అవకాశాలు





- ఏపీ-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేందుకు సహకారం ఇవ్వండి
- దుబాయ్‌లోని భారత ఎంబసీ ప్రతినిధుల భేటీలో సీఎం చంద్రబాబు
- అమరావతిలో రూ.100 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయానికి శోభా గ్రూప్ విరాళం

**దుబాయ్**

ఆంధ్రప్రదేశ్-యూఏఈ మధ్య పారిశ్రామిక బంధం బలపడేలా సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుబాయిలోని భారత రాయబార కార్యాలయం ప్రతినిధులను కోరారు. పెట్టుబడుల సాధనకు, నవంబర్ నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానాలు పలికేందుకు యూఏఈలో మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం సీఎం చంద్రబాబు దుబాయ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్, అబుదాబి దేశాల్లో భారత రాయబార కార్యాలయం ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. దుబాయ్ ఇండియన్ - మిగతా3లో



## కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమంపై

# ప్రజల్లో సంతృప్తి

- రాష్ట్రంలో 75 శాతం కంటే ఎక్కువ మంది ప్రజలు సంతృప్తి స్థాయిలో ఉన్నారు
- ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహించిన సర్వేలో వెల్లడి
- రాష్ట్ర గృహ నిర్మాణ - సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి**

రాష్ట్రంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలపై రాష్ట్ర ప్రజల్లో 75 శాతం మందికి పైగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు ఆర్టీజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న సర్వేలో వెల్లడైనట్లు రాష్ట్ర గృహ నిర్మాణ - సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి - మిగతా3లో



## మహిళలకు శాశ్వత ఉద్యోగం

- తేజస్వీ భారీ హామీ
- తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం
- ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటాం




## మా నాన్న తర్వాతి సీఎం

- ఆయనే'.. బాంబు పేల్చిన సిద్ధరామయ్య కుమారుడు
- ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం
- అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ప్రమాదకర స్థాయికి చేరుకున్న గాలి కాలుష్యం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది








## ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..

- రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది.

## ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేష్ కృషి అభినందనీయం



- ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం ఏపీ రైతులకు కొత్త అవకాశాలకు నాంది
- ఆస్ట్రేలియాలో ఏపీ ఆక్వా రైతుల అభివృద్ధి దిశగా మంత్రి లోకేష్ ఆలోచనలకు మంత్రి అచ్చెన్న అభినందనలు

**అమరావతి**

రాష్ట్ర ఆక్వా రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేందుకు మంత్రి నారా లోకేష్ గారు చేస్తున్న కషి అభినందనీయం అని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది కానుందని ఆయన అన్నారు. అమెరికా విధించిన అధిక సుంకాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు కొత్త మార్కెట్లు కల్పించాలనే లోకేష్ దూరదష్టి ప్రశంసనీయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో - మిగతా3లో

# నారాయణ పాఠశాలలో అట్టహాసంగా మాస్టర్ ఓరియంటేషన్ కాంటెస్టు








**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 22** కర్నూలు నగరంలో ని ఎలుకూరు బంగ్లా నందలి నారాయణ పాఠశాలలో బుధవారం నాడు నారాయణ పాఠశాలకు చెందిన 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు విద్యను అభ్యసించే విద్యార్థులకు నిర్వహించిన కాంటెస్ట్ ను నిర్వహించారు నారాయణ విద్యాసంస్థలు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరిత లాంచనప్రాయంగా ప్రారంభించారు అనంతరం పాఠశాల చిన్నారులను ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు సరితా రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి సృజనాత్మక కార్యక్రమాలకు పదులు పెట్టాలి పిల్లలను అభివృద్ధి చేసే ఇలాంటి కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం వారు హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఉన్నంత శిఖరాలకు మలుచుకొని ఉత్తమ అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు సూచించారు విద్యార్థులు ప్రసంగించిన తీరును వారి ప్రదర్శనను అద్యంతం తిలకించి సంబరాలకు గురయ్యారు నారాయణ పాఠశాలకు చెందిన ఏజీఎం రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ కర్నూల్ టౌన్ మరియు ఆదోని ఎమ్మిగనూరు డోన్ ప్రాంతాలలోని నారాయణ పాఠశాల స్థాయిలో లెవెల్ -1, లెవెల్ -2,లో అద్భుతమైన ప్రతిభను కనపరిచిన 100 మంది విద్యార్థులు నేడు నిర్వహించిన గ్రాండ్ ఫినాలే లో చోటు దక్కించుకున్నారు విద్యార్థులు చిన్నతనం నుండి సమాజంలో ఎలా నడుచుకోవాలో ఎలా మాట్లాడాలో తదనుగుణంగా ఆత్మవిశ్వాసాన్ని నైతిక విలువలు పెంపొందించుకునేలా వారిలో దాగిన ప్రతిభను వెలికి తీసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో నారాయణ విద్యాసంస్థల ముందుగా ఉంటాయని వారు పేర్కొన్నారు కర్నూల్ నగరం ఎస్టీబీసీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి డా. సునీత రోస్ గారు మరియు ఉస్మానియా డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి రేష్మ తన్వీర్ గారు ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమంకు వచ్చేసి న్యాయ నిర్ణేతులుగా వ్యవహరించారు విద్యార్థులు నృత్యం గీతాలాపన తో ప్రదర్శనలు అత్యంత అహోూతులను అలరించాయి అలరించిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ భాష గారు శ్రీనివాస రెడ్డి గారు రామాంజనేయులు గారు ఆర్ అండ్ డి విభాగ అధిపతి శ్రీమతి భారతి గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలుచేయాలి

సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ (08561-293006) ను సంప్రదించవచ్చు జిల్లా ప్రజలకు సూచించిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నమయ్య జిల్లాలో మరియు దక్షిణాంధ్ర ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయవలసిందిగా జిల్లా ప్రజలకు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సూచించారు. బుధవారం సాయంత్రం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుండి హోం శాఖ మంత్రివర్యులు అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రివర్యులు అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖ, తదితర బలగాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా రహదారులు మరియు భవనాల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక మరియు విపత్తుల నిర్వహణ శాఖ తదితర శాఖల అధికారులకు భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. జిల్లాలో వాగులు వంకల దగ్గర ఉన్న రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని రహదారులు మరియు భవనాలు శాఖ అధికారిని



ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తగిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రయాణాలు చేయాలని సూచించారు. సహాయక చర్యలకు అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను (08561-293006) సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.

# ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి





**(ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబరు 22** కర్నూలు జిల్లాలో ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ కి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు,నగర కార్యదర్శి బీసన్న,నగర సహాయ కార్యదర్శి చంటిలి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట్ హాస్పిటల్స్ కి ఆరోగ్యశ్రీ నిధులు 2700 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించే వరకు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్టు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేశారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడతా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ గురించి నిత్యం గొప్పలు చెప్పుకుంటూ కాలయాపన చేస్తుంది తప్ప ఆరోగ్యశ్రీని పగడ్బందీగా అమలు చేయడంలో చిత్తశుద్ధి లోపించడం వల్లనే రాష్ట్ర ప్రజలకి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందని ద్రాక్షగా మారిపోయిందని వారి మండిపడ్డారు ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు బందు కావడంతో సామాన్య మధ్య తరగతి



ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం వారికి జీవనోపాధి జీవనోపాధి అయినా పంట పొలాలను పాడి పరిశ్రమను అమ్ముకొని వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని వారు మండిపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వీడనాడి పెండింగ్ బకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని వారి డిమాండ్ అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వస్తే అత్యవసర సమయంలో వైద్యం అందక ఏ ఒక్క ప్రాణం పోయినా అది ప్రభుత్వ హత్యగానే భావించవలసి వస్తుందని వారు హెచ్చరించారు కావున కూటమి నాయకులు ఆరోగ్యశ్రీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా పేద ప్రజలను కలుపుకొని ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు

## బీసీల రిజర్వేషన్ గురించి మాట్లాడే నైతిక హక్కు వైసిపి పార్టీ నాయకులు కోల్పోయారు



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 22 కర్నూలు** బీసీ ల రిజర్వేషన్ల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్ అన్నారు. కర్నూలు లోని నాగేశ్వరరావు యాదవ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు షణ్ముఖంతో పాటు బీసీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై బీసీలు ఆందోళనలు చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించారని కొందరు కుట్ర చేసి రిజర్వేషన్లు అందకుండా చేస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకు 26 శాతం నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారని తెలిపారు. వైసీపీ నాయకులు బీసీ రిజర్వేషన్లపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు.ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో పాటు కొన్ని అమలు చేశారన్నారు.షణ్ముఖం మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అవిర్భావమే బీసీల అభివృద్ధి కోసం అన్నారు.కూటమి ప్రభుత్వం లో బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నేతలు రాంబాబు, సుజాత, కృష్ణాజీరావు, శివన్న, గణేష్, బీసన్న ఈశ్వరయ్య,రాజశేఖర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బైట్. నాగేశ్వరరావు యాదవ్.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు. షణ్ముఖం.బీసీ సంఘం దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు.

## జూనియర్ అసిస్టెంట్లకు డ్యూటీ రోస్టర్లు మార్చాలి

**పరిపాలన విషయంలో అజమాయిషీ చేస్తున్న వారిని నివారించాలి**

**మహిళా జూనియర్ అసిస్టెంట్ పై దురుసుగా ప్రవర్తించిన తోటి జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని**

**సూపరింటెండెంట్ చర్చించిన ఏఐటీయూసీ నాయకులు**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్స్ జూనియర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారం చేయాలని డ్యూటీ రోస్టర్లు ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్ డిమాండ్ చేశారు బుధవారం జూనియర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆసుపత్రిసూపరింటెండెంట్,ఆర్. ఎం. ఓ,ఏఓ తో ఏఐటీయూసీ నాయకులు జూనియర్ అసిస్టెంట్లతో కలిసి చర్చలు జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఒకటిన్నర సంవత్సరం కాలంగా డ్యూటీ రోస్టర్లు మార్చకపోవడంతో తోటి జూనియర్ అసిస్టెంట్ సాయి ప్రసాద్,లోకేశ్వర పరిపాలన విషయంలో అజమాయిషీ చేస్తున్నారని ఆరోపించారు.తోటీ మహిళా జూనియర్ అసిస్టెంట్ పై దురుసుగా ప్రవర్తించిన విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.డి అడక్షన్ సెక్షన్ లో పనిచేస్తున్న లోకేష సదరన్ లో సెక్షన్ లో పనిచేస్తూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని లోకేష్ ను తిరిగి డి అడెక్షన్ సెక్షన్ లోకి బదిలీ చేయాలని కోరారు.నవంబర్ మొదటి నుంచి డ్యూటీ రోస్టర్ మారుస్తామని అధికారులు చెప్పిన హామీ ప్రకారం అమలు చేయాలని కోరారు తోటి మహిళా జూనియర్ అసిస్టెంట్ కు డ్యూటీ విషయంలో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గజపతి, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## ఆసుపత్రి అభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాబోయే రోజులలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిని ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తాం**







**రాయచోటి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు అభివృద్ధి కమిటీ సంఘం మరియు హాస్పటల్ సూపర్డెంట్ వారు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసి,ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రివర్యులకు కమిటీ చైర్మన్ మరియు సభ్యులు దుశాలవ పుష్పగుచ్చములతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్, ప్రధాన వైద్యులు, అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి బోనమల ఖాదరవల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో దీక్షా స్వాములకు అన్నదానం ఏర్పాటు ...

**చాగలమర్రి , అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో శ్రీ ఏకశిల పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నుంచి అయ్యప్ప స్వామి భక్తులతో అయ్యప్ప స్వామి చిత్రపటం పురవీధుల గుండా మేళతాళాలతో తీసుకెళ్లి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహించి మరల అయ్యప్ప స్వామి దేవస్థానం లో చిత్రపటాన్ని ప్రత్యేక అలంకారం చేసి అయ్యప్ప స్వామికి విశేష పూజలు జరిపించారు.ఏకశిల పదునెట్టాంబడి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అక్టోబర్ 22 వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తులకు దాదాపుగా 50 వేల మందికి ఉచితముగా అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ అధ్యక్షుడు సుంకు జనార్ధన్ రావు మాట్లాడుతూ దాదాపుగా 26 సంవత్సరముల నుంచి గత సంవత్సరం వరకు ఏడు లక్షల ఎనబై ఐదు వేల మంది అయ్యప్పలు ఇప్పటి వరకు బిక్ష చేశారని తెలిపారు.ప్రధాన కార్యదర్శి మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియయాలతో దీక్ష చేస్తారు. ఉదయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏకభుక్తం తింటూ 41 రోజుల పాటు దీక్షను కొనసాగిస్తారన్నారు. కఠిన నిమయాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉంది. దీన్ని ఎక్కడబడితే అక్కడ చేయరాదు. దీక్షలో ఉన్న భక్తులకు అన్నదానం చేయడానికి చాలా మంది ముందుకు వస్తారు. దీని వల్ల వ్యక్తిగత పనుల కోసం దూర ప్రాంతాల నుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భిక్ష



చేసే అవకాశం కలుగుతుంది. ఇలాంటి భక్తులకు చాగలమర్రి పట్టణములో దాతల సహకారంతో ఉచిత అన్నదానం నిర్వహిస్తునామన్నారు. 26 ఏళ్లుగా సాగుతున్న ఈ కార్యక్రమం లక్షలాది భక్తులకు ఎంతో ఉపయోగపడుతుంది. నియమాల దృష్ట్యా మధ్యాహ్నం భిక్షకు భక్తులకు అయ్యప్పస్వామి దేవాలయం ఇరవై ఆరు ఏళ్ళ కిందట అన్నదానానికి శ్రీకారం



చుట్టారు.గురు స్వామి రాయుడు స్వామికి ప్రధాన కార్యదర్శి మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ పూలహారం వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమాజం అధ్యక్షులు సుంకు జనార్ధన్ రావు , ప్రధాన కార్యదర్శి మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ డాక్టర్లపైన సమగ్ర విచారణ చేయించాలి

డివైఎఫ్ఐ. దళిత సంఘాల డిమాండ్

**బద్వేల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలంలో చిన్నకేశంపల్లె తిరువెంగళపురం పశు వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్లు లక్ష్మీ నరసయ్య మరియు పవన్ కుమార్ లపై సమగ్ర విచారణ చేయించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని దళిత ప్రజా సంఘాలు నాయకులు బి కేశవయ్య పి నారాయణ లు డిమాండ్ చేశారు బుధవారం బద్వేల్ పట్టణంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని దళిత నాయకులు కేశవయ్య నారాయణలు మాట్లాడుతూ.... నిన్నటి దినం జెడి కడప నుండి వచ్చి గ్రామాలలో తిరిగి విచారించకుండా డాక్టర్లకు అనుకూలమైనటువంటి వారికి బర్రెలకు గొర్రెలకు మేకలకు లోన్లు ఇప్పిస్తామని చెప్పి హాస్పిటల్ దగ్గరికి పిలిపించుకొని బల ప్రదర్శన చేసి విచారణ చేసినట్లు తప్పుడు నివేదికలు ఇవ్వడం జేడీ గారికి సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. అలాగే చిన్న కేశం పల్లె తిరువెంగళపురం వెటర్నరీ హాస్పిటల్ దగ్గర ఉన్న రైతులకు విజ్ఞప్తి డాక్టర్లు వైద్యం చేయలేదని గాని డాక్టర్ రాలేదని గాని మేము చెప్పలేదు మధ్యాహ్నం నుండి ఎక్కడికి పోయినారు చెప్పాలి అని అడుగుతున్నాం మధ్యాహ్నం నుండి నాలుగు నెలల పాటు ఆసుపత్రి మూసివేసి ఎందుకు ఎక్కడికి పోయారు డాక్టర్లను అడుగుతున్నాం మీరు కూడా సాయంత్రం నాలుగు గంటల వరకు హాస్పిటల్లో నిర్వహించేటట్లు చూడాలి అది అందరి బాధ్యత ఒక జిల్లా అధికారి అయ్యుండి తప్పు చేసినటువంటి డాక్టర్లపై చర్యలు తీసుకోకుండా వారిని వెనకేసుకొచ్చి బల ప్రదర్శన చేయడం సరైన పద్ధతి కాదన్నారు గత ఐదు సంవత్సరాలు క్రితం డాక్టర్లు సక్రమంగా డ్యూటీకి వచ్చేవారు కాదని ఇప్పుడు పని చేస్తున్నటువంటి డాక్టర్లు డ్యూటీకి వస్తూ మధ్యాహ్నం వరకు హాస్పిటల్లో ఉండి మధ్యాహ్నం తర్వాత ఇళ్లకు వెళ్లిపోవడం జరుగుతుందని మేము ఆరోపణ చేయడం జరిగింది అయితే



జెడి గారు గ్రామాలలోకి వెళ్లి విచారించకుండా ఒకే ఊర్లో ఉన్నటువంటి వారితో విచారించి మా డాక్టర్లు డ్యూటీకి వస్తున్నారని వారిపైన వేరే ఉద్దేశంతో తప్పుడు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని ఆయన స్థాయికి మాట్లాడడం సరైనది కాదన్నారు ఆ హాస్పిటల్ సంబంధించి కొన్ని గ్రామాలు ఉన్నాయని చిన్న కేశం పల్లె తిరువెంగళపురం గ్రామాల్లో విచారించి బహిరంగ విచారణ చేయించడం వెనక ఆంతర్యం ఏమిటని వారు జిల్లా అధికారులను ప్రశ్నించారు ఆసుపత్రికి ఉదయం పూట వెళ్లి మధ్యాహ్నం తర్వాత వెళ్లినటువంటి డాక్టర్లపై జిల్లా అధికారులపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమగ్ర విచారణ చేయించి తప్పు చేసినటువంటి వారిని శిక్షించాలని అవసరమైతే వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఒక జిల్లా అధికారయుండి అర్జీ దారి దగ్గరికి వెళ్లి విచారించకుండా బహిరంగ విచారణ చేయించడం డాక్టర్లు చెప్పినటువంటి మాటలు విని వారిని వెనకేసుకొరావడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ చేయించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# కూటమి పాలనలో మహిళలకు, బాలికలకు రక్షణ కరువు

వైఎస్ఆర్ సీపీ స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** నిత్యం మహిళలపై నేరాలు ఘోరాలు కూటమి ప్రభుత్వంలో కీచకుల్లా చెలరేగుతున్న అధికార పార్టీ నేతలు.. మహిళా హెూంమంత్రి తన బాధ్యతలు ఎప్పుడో మర్చిపోయారు.ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ సినిమాలతో బిజీ అయ్యారు.. తాటతీస్తానన్నసీఎం చంద్రబాబు కళు మూసుకున్నారు.తాజాగా తునిలో వెలుగులోకి వచ్చిన వృద్ధ కీచకుడి బాగోతం మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీడీపీ నేత తాటిక నారాయణ రావు. తుని రూరల్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికను హస్టల్ నుండి తీసుకుని వెళ్ళి హంసవరం సపోటా తోటల్లో అసభ్యంగా ప్రవర్తించిన నారాయణ రావు నారాయణరావు బాగోతాన్ని గుర్తించి బాలికను రక్షించిన స్థానికుడు. బాలికను మూత్ర విసర్జను తీసుకువచ్చానని బుకాయింపు తాను టీడీపీ కౌన్సిలర్ అంటూ వార్నింగ్. హస్టల్ నుండి బాలికను నారాయణ రావు బయటకు తీసుకువెళ్ళడం పై వ్యక్తం అవుతున్న అనుమానాలు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతి భద్రతలు దిగజారిపోయాయి. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా కూటమి సర్కారు పోలీసు వ్యవస్థను పూర్తిగా వైఎస్ఆర్ సీపీ శ్రేణులపై కక్ష సాధింపు కోసం వినియోగించడంతో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది.సామాన్యులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీ అండతో రౌడీల్లా వ్యవహరిస్తున్నారు. మరో వైపు కూటమి నేతలు కూడా ప్రత్యర్థులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, పరిశ్రమల్లో వాటాల కోసం కాంట్రాక్టుల కోసం గూండాయిజం చేస్తున్నారు. వాస్తవాలను




ప్రచురిస్తున్న పత్రికలపైనా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న యాక్టివిస్తులపైనా అక్రమ కేసులతో వేధింపులకు దిగుతున్నారు. వైఎస్ఆర్ సీపీ నేతలను, సోషల్ మీడియా యాక్టివిస్టులను అక్రమ కేసుల్లో ఇరికించి నెలలు తరబడి నిర్బంధించడం పోలీసులకు దినచర్య అయిపోయింది అని పాల్ రెడ్డి అన్నారు.

## ఇళ్ల నుంచి బయటకు రాకండి...

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** భారీ వర్షాల నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని ఆదేశించారు. నీరు, ఆహారం అందించాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని, చిన్నపిల్లలను చెరువుల వద్ద వెళ్లకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక




**బద్వేల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో జిల్లాఎన్నికల అధికారి జే రాధాకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి ఎన్ నగేష్ మరియు జిల్లా కార్యవర్గం సమక్షంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది, అధ్యక్షులుగా ఎద్దుల రామసుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శిగా కత్తి బ్రహ్మయ్య కోశాధికారిగా గంగన్న గౌరవ సలహాదారుగా గడి పుల్లంరాజు , ఎస్ ధనుంజయ్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంజికుంట పుల్లయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగ సాని రవీంద్రనాథ్ ఉపాధ్యక్షులుగా చెప్పలి వెంకటేశ్వర్లు ఆనందరావు లక్ష్మిరెడ్డి ప్రసాద్ రామసుబ్బయ్య ఎస్ఎస్ రాణి రాఘవరెడ్డి ముల్లపాటి పిచ్చయ్య సంయుక్త కార్యదర్శులుగా చెన్నా రాయుడు వాక రామయ్య హేమలత గ్రేసెస్ లక్ష్మీ నరసయ్య తిమ్మయ్య జమాలుద్దీన్ ఉప కోశాధికారిగా శ్రీరాములు ఈసీ మెంబర్లుగా బాల ఓబులయ్య సరస్వతమ్మ సుబ్బరాయుడు ఎన్నికయ్యారు అనంతరం జిల్లా కార్యవర్గాన్ని బద్వేల్ యూనిట్ వారు ఘనంగా సత్కరించారు గతంలో చేసిన సేవలకు కార్యక్రమాలే కాకుండా మరిన్ని సేవలు కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని కార్యవర్గానికి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్రజా శ్రేయస్సు కోరుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**స్వగ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**చిన్నమండెం అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ వల్ల పట్టణంలోనే మిస్టర్ చాయ్

**(మిస్టర్ చాయ్) షాపు కాలిపోవడంతో వారికి ఆర్థిక సహాయం అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




**రాయచోటి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోనే స్థానిక మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు ఇటీవల భారీ వర్షాల కారణంగా పిడుగుపాటుకు గురైన ఏ షార్ట్ సర్క్యూట్ వల్ల మిస్టర్ చాయ్ షాపు కాలిపోయిన సందర్భంగా ఈరోజు ఆ షాపు యజమానికి ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు గాజులు ఖాదర్ భాష మరియు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా నివారణ చర్యల్లో పోలీస్ వారి సలహాలు సూచనలు





**ప్రజా జ్యోతి విలేఖరి బివిస్ వి ప్రసాద్** శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారి సూచనల మేరకు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పెద్దాపురం శ్రీ డి శ్రీహరి రాజు గారి ఆదేశాలతో ప్రత్తిపాడు సిఐ గారు బి సూర్య అప్పారావు గారు మరియు అన్నవరం ఎస్సైలు రానున్న కార్తీక మాసం మహెూత్సవాల సందర్భంగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే భక్తుల రద్దీ దృశ్య ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది షాపు యజమానులకు లాడ్జిల ఓనర్లకు ఆటో డ్రైవర్లకు ఈ క్రింది సూచనలు తెలియజేసినారు షాపుల వాళ్లు రోడ్డుపైకి ఉన్న ఆక్రమణలను వెనక్కి తీసుకొని ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించకుండా ఉండాలని మరియు వచ్చే భక్తులు పట్ల మర్యాదగా మెలగాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతిపాడు సిఐ గారు తెలియజేశారు లాడ్జీలో ఓనర్లు వచ్చే భక్తులు యొక్క వివరాలు పూర్తిగా సేకరించాలని వారి యొక్క పూర్తి వివరాలు రిజిస్టర్లో పొందుపరచాలని మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా సస్పెన్షన్ వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా వంటివి ఉన్నయెడల అనుమానితులు ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు ఆటో వారికి అధిక వేగంగా ఆటోలు నడపవద్దని మరియు వచ్చిన భక్తులు పట్ల మర్యాదగా మెలగాలని అధిక రేట్లు వసూలు చేయరాదని రద్దీ రోజులలో ట్రాఫిక్ ఆంక్షలు కచ్చితంగా పాటించాలని మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రతిపాడు సిఐ గారు చెప్పినారు

## శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అనువంశిక ధర్మకర్త కీ 'శే రాజా ఐ వి రామ్ కుమార్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**అన్నవరం అక్టోబర్ 22 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, అన్నవరం: శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ధర్మకర్త కీ శే రాజా ఐ.వి. రామ్ కుమార్ బహుదూర్ జమీందార్ వారి 10 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఘన నివాళి కార్యక్రమం ఘనంగా జరిగింది. అన్నవరం తొలి పావంచల వద్ద చైర్మన్ బంగ్లా వద్ద ఈ కార్యక్రమానికి వారి అభిమానులు, దేవస్థాన సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా, చైర్మన్ ఐ.వి. రోహిత్ తండ్రి కి నివాళి అర్పించి, పేదలకు దుప్పట్లు, ఫ్రూట్స్ మరియు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, తండ్రి సేవలను స్మరించి ప్రతి ఒక్కరు తనకు ఆదరణ చూపించలని కోరారని, అలాగే అందరికీ సహకారం అందించాలని తెలిపారు.కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, గ్రామస్తులు, కీర్తిశేషులు, మరియు శ్రీ రాజా ఐ.వి. రామ్ కుమార్ అభిమానులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. తండ్రి కి నివాళి ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఐ.వి. రోహిత్ అభినందనలు తెలియజేశారు.

# ప్రత్యేక పంచాయతీ చేయమని అధికారులకు వినతిపత్రం అందించిన..గ్రామ యువత





**ఉదయగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల పరిధిలోని తిరుమల పురం పంచాయతీలో ఐదు గ్రామాలు కలిసి ఉన్నాయి ఈ ఐదు గ్రామాలకు సంబంధించి తిరుమలాపురంను పంచాయతీగా గతంలో నియమించడం జరిగింది . తిరుమలపురం దుంప వారి పల్లి కి ఎస్టీ కాలనీ సుజాతనగర్ కి దాదాపు 11 కిలోమీటర్లు దూరం ఉంది తిరులాపురం పంచాయతీలో ఉన్న దుంప వారి పల్లి సుజాతనగర్ ఎస్టి కాలనీ ఈ రెండు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో ఉన్నాయి కాబట్టి తిరుమలాపురం పంచాయతీలో నుండి దుంప వారి పల్లి ఎస్సీ కాలనీనీ సుజాతనగర్ ఎస్టి కాలనీ రెండు గ్రామాలకు ఒక పంచాయతీగా ప్రత్యేకించాలని ఉదయగిరి మండలం తిరులాపురం పంచాయతీ నుండి దుంప వారి పల్లి ఎస్సీ కాలనీ వాసులు సుజాతనగర్ ఎస్టీ కాలనీ వాసులు రెండు గ్రామాల ప్రజలు మా గ్రామాలను తిరులాపురం పంచాయతీలో నుండి వేరు చేయాలి అని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కి డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి కి మరియు తిరుమలపురం పంచాయతీ కార్యదర్శి కి రెండు గ్రామాల ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది తిరుమలపురమునకు 11.2 కిలోమీటర్ల ఉన్నందున మా రెండు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ప్రభుత్వం సంబంధించిన ఏ పథకం గాని ఏ పని అయినా మాదాక రావడంలేదని మా రెండు గ్రామాలు తప్ప మిగతా మూడు గ్రామాలు చక్కగా అభివృద్ధి చెందాయని వెనకబడిన మమ్మల్ని ఇకనైనా గుర్తించి మా రెండు గ్రామాలను తిరుమలపురం నుండి వేరు చేసి మాకు ప్రత్యేక పంచాయతీ నియమించాలని ప్రభుత్వా నిబంధనల ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ యం యస్ (542 ) జీవో నెంబర్ యం యస్ (32) ప్రభుత్వం జారీచేసిన దాని ప్రకారమే మా రెండు గ్రామాలను ప్రత్యేకంగా ఒక పంచాయతీ చేయాలని వారు కోరారు ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఒక పంచాయతీ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మిగతా గ్రామాలను ఒక పంచాయతీగా వేరు చేయాలి అని ప్రభుత్వ ఆదేశాల మేరకే మా గ్రామాలను రెండు ఒక పంచాయతీగా చేసి మాకు ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహించి ఆమోదం తెలిపిన సభ్యులు ప్రకారం తీర్మానం చేయాలని గ్రామస్తులు కోరడం జరిగింది కానీ గ్రామ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కానీ డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి కానీ మరియు తిర్లాపురం పంచాయతీ కార్యదర్శి కానీ మా గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా తమకు పట్టి పట్టనట్టు మా పంచాయతీ వేరు చేయడానికి కూడా ఇష్టపడడం లేదు మా రెండు గ్రామాలను విడగొట్టడానికి ఒప్పుకోవడం లేదని దానికి మండల అధికారులు పంచాయతీ అధికారులు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని మా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెనకబడి ఉన్న అవేవీ వారికి పట్టవు. రెండు గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## బద్వేల్ నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఆకాశం మేఘావృతమై అక్కడక్కడ ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తుండడం వలన సంభవించే ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున అధికారుల సూచనల మేరకు లోతట్టు ప్రాంత ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రజలు వాగులు వంకలు ఉదృతంగా ప్రవహించేటప్పుడు రోడ్లు దాటడం చెట్ల కింద నిలబడటం, విద్యుత్ తీగల కింద ఉండడం చేయరాదన్నారు. రోడ్లపై నీరు ప్రవహించేటప్పుడు సైడ్ కాలవల దగ్గర ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు మీకు దగ్గరలో ఉన్న సంబంధిత అధికారులకు గాని పార్టీ నాయకులకు గానీ తెలియజేయాలని సూచించారు.

## ఉదయగిరి నియోజకవర్గం ప్రజానీకానికి ప్రజలకు అత్యవసర విజ్ఞప్తి ...

మేకపాటి రాజగోపాల్ రెడ్డి...



**ఉదయగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో, రాబోయే రెండు రోజులలో మన నెల్లూరు జిల్లా లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది .ఈ నేపథ్యంలో, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గౌ. మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. అధికారులకు విజ్ఞప్తి: అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని తెలియజేశారు.ప్రజలు తప్పనిసరిగా పాటించవలసిన అత్యవసర జాగ్రత్తలు,లోతట్టు ప్రాంతాల ప్రజలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలకు తరలి వెళ్లాలి.వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటిని దాటే సాహసం అస్సలు చేయవద్దు. పాత మరియు శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా సురక్షిత ప్రాంతంలో ఉండండి.ఎలక్ట్రిక్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు. ఇంట్లోకి నీరు వస్తే వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.తగినంత త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, పొడి ఆహారం వంటి అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.వర్షంలో లేదా వరద నీటి దగ్గర పిల్లలు ఆడకుండా చూసుకోవాలి.

# తక్షణమే బద్వేల్ మున్సిపాలిటీకి 200 కోట్లు నిధులు కేటాయించాలి




**బద్వేల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలి టికి తక్షణమే 200 కోట్ల నిధులు కేటాయించాలని, కొద్దిపాటి వర్షానికి సముద్రాన్ని తలపిస్తున్న బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులు ఏదానికి ఖర్చు పెడుతున్నారని శ్వేత పత్రం విడుదల చేయాలని మున్సిపల్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ కేవలం వాదో పాదాలకే పరిమితమవుతున్నాయని, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ ఏర్పడి మూడో పాలకవర్గం నడుస్తున్న అభివృద్ధి మాత్రం ఎక్కడ పడిన గొంగళి అక్కడే ఉందని వారన్నారు గతంలో 26 వార్డులు ఉన్న మున్సిపాలిటీ 35 వార్డులకు పెంచి పట్టణ ప్రజల దగ్గర వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ అభివృద్ధి మాత్రం గాలికి వదిలేసారు అన్నారు గత ప్రభుత్వ హయాంలో బద్వేల్ మున్సిపాలిటీకి 130 కోట్ల నిధులు వచ్చినప్పటికీ కేవలం 100 కోట్ల రూపాయల లోపే నిధులు ఖర్చుపెట్టి దుర్వినియోగం చేశారని వారన్నారు తక్షణమే 200 కోట్ల నిధులు కేటాయించి పట్టణంలోని 35 వార్డులలో పాటు పట్టణంలో నాలుగు రోడ్లు డ్రైనేజీ కాలువలను సిసి రోడ్లను తక్షణమే మెరుగుపరచి సముద్రాన్ని తలపించే విధానాన్ని పోగొట్టాలని వారన్నారు పట్టణంలో కొద్దిపాటి వర్షానికి ప్రధాన మెయిన్ రోడ్లలో మోకాళ్ళ లోతు నీళ్లు పైబడి రావడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇవన్నీ మునిసిపల్ అధికారులకు తెలిసినప్పటికీ గుడ్డివారీగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు మాని కూటమి నాయకులు అధికారులు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని వారు హితవు పలికారు పట్టణంలో పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని ప్రధాన సమస్య అయినటువంటి ప్రధాన రహదారులలో తక్షణమే డ్రైనేజీ కాలువలను పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని వారు పేర్కొన్నారు కూటమి ప్రభుత్వం తక్షణమే రెండు వందల కోట్ల నిధులు కేటాయించకపోతే 35 వార్డులలో ఉన్న ప్రజానీకాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే, జకరయ్య , బి, అనిల్ శాఖా కార్యదర్శులు రామరాజు, బాబు, జయరామరాజు, చంద్రపాల్,మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, నదీ ప్రవాహం పెరుగుదల,

## పిడుగుల పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు కడప జిల్లా పోలీసుల సూచనలు

**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** గత రెండు రోజులుగా కడప జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొంతమంది ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి కింది సూచనలను పాటించవలసిందిగా కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికెత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కడప డిఎస్పి ఎ.వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. భారీ వర్షాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు 1. అత్యవసర పరిస్థితులు అయితే తప్ప, బయటకు వెళ్లకండి. 2. నీటితో నిండిన రహదారులు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించవద్దు. 3. విద్యుత్ తీగలు, పోల్‌లు తాకరాదుబీ వాటికి దగ్గరగా కూడా వెళ్లవద్దు. 4. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సదుపాయాలను శుభ్రం చేసుకోండి. 5. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడండి. 6. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనించి, వాటిని పాటించండి. నదీ పరివాహక ప్రాంత ప్రజలకు సూచనలు 1. నదులు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున తీర ప్రాంతాల వద్దకు వెళ్లకండి. 2. స్థానిక అధికారుల హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించండి. 3. వరద నీరు ఇళ్లలోకి చేరే అవకాశం ఉంటే, ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలించండి. 4. పశు వులను ఎత్తైన ప్రదేశాలకు తరలించండి. 5. వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పరికరాలు, స్విచ్ బోర్డులు వినియోగించకండి. పిడుగుల సమయంలో జాగ్రత్తలు 1. పిడుగు సమయంలో చెట్ల కింద లేదా ఓపెన్ ప్రదేశాల్లో నిలబడి ఉండవద్దు. 2. మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగాన్ని ఆపండి. 3. పిడుగు సమయంలో నీటిలో ఉండవద్దు ం చేపలు పట్టడం లేదా స్నానం చేయడం మానుకోండి. 4. ఇంట్లో ఉన్నప్పుడు కిటికీలు, తలుపులు మూసి సురక్షితంగా ఉండండి. 5. బయట ఉన్నవారు తక్కువ ఎత్తైన ప్రదేశాలకు చేరుకుని నేలపై



వంగి కూర్చోవాలిబీ లోహ వస్తువులు తాకరాదు. కడప జిల్లా పోలీసులు ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరడమైనది. -కడప జిల్లా పోలీసులు

# స్వాతంత్ర్య సమరయోధుడికి పూలమాలతో ఘన నివాళి

**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** దేశం కోసం ఉరికంబాన్ని అదృష్టం గా భావించిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు అష్ ఫాక్వల్లా ఖాన్ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు రఫీ మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి అష్ఫాకుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాల అర్పించి అష్ ఫాక్వల్లా ఖాన్ జై భారత్ మాతాకీ జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ అష్ ఫాక్వల్లా ఖాన్ ధైర్యం త్యాగం దేశభక్తి నిబద్ధత స్ఫూర్తిదాయకం మాతృభూమి సేవలో స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారితో సాయుధ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ సంఘంతో రాంప్రసాద్ బిస్మిల్లా తో కలిసి విప్లవాత్మక ప్రణాళికలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాట యోధుడు ఓ నా మాతృదేశమా సదా నీకు సేవ చేస్తూనే ఉంటాను ఉరిశిక్షపడిన జన్మ ఖైదు విధించిన బేడీల నీ నామస్మరణ చేస్తుంటాను అంటూ ఉరిచిచ్చే విధించినప్పుడు తనకు తానే ఉరితాడును ముద్దాడి మెడకు వేసుకున్న నవ యవ్వన పోరాట యోధుడు కాకోరి రైలు దోపిడీలో రాంప్రసాద్ బిస్మిల్లా చంద్రశేఖర్ ఆజాద్ రాజేంద్ర లహరి లతో కలిసి కీలక పాత్ర వహించి 1927 డిసెంబర్



19న బ్రిటిష్ వారి మరణశిక్షతో అమరవీరుడయ్యాడు వారు గొప్ప మేధావి కవి తన రచనలతో దేశభక్తితో యువకులలో స్వాతంత్ర్య కాంచన రగిలించిన ప్రేరణ వారి జీవిత చరిత్ర నేటికీ స్ఫూర్తినిస్తాయి.

# శ్రీవారి నిధుల తో గుండె మడగల గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి ఘనంగా భూమి పూజ..

**విశిష్ట అతిథులుగా హాజరైన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్....!**

**వర్షాన్ని సైతం లెక్కచేయక భూమి పూజ మహోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు భక్తులు..!**

**వింజమూరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో శ్రీవారి కోటి రూపాయల నిధులతో శ్రీ సీతా రామాంజనేయ ఆలయానికి భక్తుల జయజయ ద్వానాలు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. విశిష్ట అతిధులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, పూజించిన ఇటుకలను అందజేశారు. వేద పండితుల వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం శ్రీ సీతారామాంజనేయ స్వామి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయ భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారికి గుండె మడగల గ్రామస్తులు , స్థానిక ప్రజా ప్రతినిధులు అపూర్వ స్వాగతంపలికారు. పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చుతూ పూలను వెదజల్లారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం నుండి కోటి రూపాయలు నిధులను మా నియోజకవర్గంలోని గుండెమడుగుల గ్రామానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భూమి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి, అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కోటి రూపాయల టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ నిధులతో గుండె మడకల గ్రామంలోశ్రీసీతారామాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.గుండెమడకల గ్రామంతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని ఈ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం కోసం స్థానిక నాయకులు, మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి గ్రామస్తులు పలుసార్లు విజ్ఞప్తి చేశారని తెలిపారు.నేడు ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని, ఆలయ నిర్మాణం తర్వాత కూడా ధూప దీప



నైవేద్యానికి, శ్రీవారి ట్రస్ట్ ద్వారా నిధులు సమకూరు స్థానాన్ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5600 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు. మా నియోజకవర్గంలోని మర్రిపాడు మండలంలో సోమశిల హై లెవెల్ పేస్ టు ద్వారా నేను ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఐదు రిజర్వాయర్లను మంజూరు చేశామని, అంకినపల్లి ఓబుల్ రెడ్డి కృషితో వింజమూరు మండలం గుండుమడుగుల గ్రామం చెరువును ఆరో రిజర్వాయర్ గా పనులు వచ్చే పట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారినందున, కొంత ఆలస్యం జరిగిందని, రైతులకు ఇబ్బంది లేకుండా, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లి నిధులను తీసుకువచ్చి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంకినపల్లి ఓబుల్ రెడ్డి, గుండుమడుగుల రిజర్వాయర్ కి ఏ పేరు పెట్టమంటే ఆ పేరు పెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ సహకారంతో ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అతిధులను గజమాలతో శాలువాలు తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవులు నాయుడు,రీజనల్ జాయింట్ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, అసిస్టెంట్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, డి ఈ సిహెచ్ శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త చీమల వెంకటరత్నారెడ్డి, చీమల శ్రీనివాసులు రెడ్డి, చీమల విజయభాస్కర్, చీమల వెంకటేశ్వర రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, అంకినపల్లి పుల్లారెడ్డి, చీమల రాముల్రెడ్డి, చీమల భాను ప్రతాపరెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి, అంకినపల్లి శివశంకర్ రెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, ఉండేలా గురవారెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, గాలి నరసప నాయుడు, బుర్రాల శ్రీనివాసుల యాదవ్, కే శ్రీనివాసులు నాయుడు, రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, మాజీ జడ్పి టి సి సభ్యులు దామా మహేష్, దుత్తలూరు మాజీ ఎంపీపీ చీకుర్తి రవీంద్రబాబు, మాజీ జడ్పిటిసి పాముల సుబ్బరాయుడు, మల్లంపాటి గురవయ్య నాయుడు, కూనల వెంకటేశ్వర్లు నాయుడు, అన్నపురెడ్డి వెంగళరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దిండు మహేష్, విశ్రాంతి డిఎం అండ్ హెచ్ ఓ కే మా శిలామణి, వంశీ నాదెళ్ల, ఇతర నాయకులు భక్తులు అధికారులు తదితరులు ఉన్నారు.

## మర్యాదపూర్వకంగా కడప ఎస్పీని కలసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** కడప జిల్లా ఎస్పీ గారి కార్యాలయం నందు జిల్లా నూతన ఎస్పీగా బదిలీపై వచ్చిన శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపియస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులోని శాంతి భద్రతల గురించి,అసాంఘిక కార్యకలాపాల గురించి జిల్లా ఎస్పీ గారితో చర్చించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి.

## మునక ప్రాంతాల పర్యటన ప్రజల సమస్యలకు హామీ...



**బుచ్చిరెడ్డిపాలెంఅక్టోబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్)** జనసేన పార్టీ కోవూరు నియోజకవర్గ ఇంచార్జి చప్పిడి శ్రీనివాసులు రెడ్డి బుచ్చి మంగలి కట్ట జగనన్న కాలనీ మునక ప్రాంతాలను సందర్శించి స్థానిక ప్రజలతో సమస్యలు తెలుసుకున్నారు. ఆయనతో పాటు మండల అధ్యక్షులు దేపూరి మాదవ, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్, ఉపాధ్యక్షుడు తుమ్మల ప్రసాద్ కూడా పాల్గొన్నారు.స్థానికంగా వరదల కారణంగా మునిగిపోయిన ప్రాంతాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన జనసైనికులు ప్రజలతో మాట్లాడుతూ, తక్షణ ఉపశమనం కోసం అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు తాగునీరు, విద్యుత్, రహదారి మరమ్మత్తులు, ఆరోగ్య సదుపాయాల వంటి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.ప్రజల బాధలు తెలుసుకున్న తరువాత నేతలు వారిలో ధైర్యం నింపుతూ, జనసేన పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారి దృష్టికి తీసుకవెల్లతామన్నారు.ఈ సందర్సణలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మన్నేపల్లి పవన్ కుమార్, జనసైనికులు ఎద్దుల వాసు , మన్నేపల్లి నాని, మన్నేపల్లి వెంకీ, మన్నేపల్లి హరి, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ భారీగా తగ్గిన బంగారంఒక్క రోజులోనే రూ. 3,380 తగ్గుదల




**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెటర్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం పది గంటల సమయానికి 3, 380 రూపాయలు తగ్గి రూ.1,27,200కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 3, 100 తగ్గి రూ. 1, 19, 690కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్ (31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది. 4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రూ.2 వేలు తగ్గి రూ.1.80 లక్షలకు చేరుకున్నాయి.

## తెలుగు సాహిత్యోత్సవానికి "గండికోట"




**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగు కళా సంస్కృతి ప్రోత్సహించడమే లక్ష్యంగా, సమాజ భౌద్ధిక, సాహిత్య చైతన్యమే ధ్యేయంగా హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించనున్న ఛాయ తెలుగు లిటరరీ ఫెస్టివల్ కు బుచ్చిరెడ్డిపాలెం రామచంద్రా పురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయు లు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ను ఆహ్వానించారు. తెలుగు సాహిత్య అభిమానులందరినీ ఏకం చేయటమే లక్ష్యంగా సాగుతున్న సాహిత్య పండుగలో "వేమన సాహిత్యం-సమాజంపై ప్రభావం"అనే అంశంపై గండికోట ప్రసంగించనున్నారు.

## టెంకంవారిపాలెం గ్రామం లో కూలిన ఇళ్లు.....

**జనసైనుకునికి తృటిలో తప్పిన ప్రమాదం...!**



**జలదంకి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం లోని జలదంకి పట్టణంలో నివసిస్తున్నటువంటి జనసేన క్రియాశీల సభ్యుడు గోసు గోపాల్ 20 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇల్లు భారీ వర్షాల కారణంగా నేల కూలింది. అదృష్టవశాత్తూ అక్కడ నుంచి పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నారు.ఈ విషయాన్ని జలదంకి మండలం సొసైటీ డైరెక్టర్ జానీ జనసేన ఉదయగిరి కొట్టే వెంకటేశ్వర్లు గారికి తెలియచేయడంతో అయన వెంటనే వచ్చి కుటుంబసభ్యులని పారమర్శించి సంబంధిత అధికారులకు మరియు ఎమ్మెల్యే కార్యాలయానికి తెలియచేసి తక్షణ సహాయం అందించేల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో నిమ్మలపల్లి రాము, మురళి, మనోహర్, నాగేశ్వరావు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లోని ప్రభుత్వ పశువైద్య కాలేజీలో "పోలీస్ కళా

-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ప్రొద్దుటూరు గ్రామీణ-పిఎస్ పరిధిలోని ప్రభుత్వ పశువైద్య కాలేజీలో "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌ఛార్జ్ జి.నరసరామ్ వారి బృందం ఆధ్వర్యంలో "ఓయువతా... మేలుకో" పాటల మరియు నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రొద్దుటూరు గ్రామీణ సి.ఐ నాగభూషణం గారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 కి కాల్ చేసి తెలియ జేయాలన్నారు. ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ సి.ఐ రియాజ్ అహ్మద్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు. ప్రొద్దుటూరు ట్రాఫిక్ సి.ఐ రాజగోపాల్ మాట్లాడుతూ ట్రాఫిక్ పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉంటూ హెల్మెట్ తప్పనిసరిగా దరించాలన్నారు. అలాగే ప్రొద్దుటూరు గ్రామీణ ఎస్.ఐ అరుణ్ రెడ్డి విద్యార్థులతో "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు. కాలేజ్ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నేటి సమాజంలో యువత-విద్యార్థులు "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్.ఐ. సుబ్రహ్మణ్యం, నార్కోటిక్స్ ఏ.ఎస్.ఐ. మల్లయ్య, ఈగల్ టీమ్ అయూబ్, కాలేజ్ అధ్యాపకులు వారి సిబ్బంది, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 22 ( ఆంధ్ర పత్రిక )** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి సూచించారు.. కోవూరు శాసనసభ్యురాలు శ్రీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ,మున్సిపల్ అధికారులతో ,కలిసి గుడిపల్లి కాలువను పర్యవేక్షించడం జరిగింది.. కాలువలో ఉండే చెత్తను జెసిబి ద్వారా తొలగించమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. మలిదేవి కాలువ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫైర్ స్టేషన్ శంకుస్థాపన నిర్మాణ పనులను కూడా పర్యవేక్షించడం జరిగింది.. అనంతరం మంగలి కట్ట జగనన్న కాలనీలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని అక్కడి ప్రజలు తెలియజేయగా, వారికి వాటర్ ట్యాంక్ ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు... తీవ్రమైన వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, శానిటేషన్ సిబ్బంది, వాటర్ సిబ్బంది, కరెంటు సిబ్బంది, అందరు కూడా అందుబాటులో ఉండాలని చైర్ పర్సన్ ఆదేశించారు.. వర్షాలు ఎక్కువగా కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, అందరు కూడా ఇంటి వద్దనే ఉండాలన్నారు.. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని చైర్ పర్సన్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు, వైస్ చైర్మన్ ఎరుటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్ రహమత్ భాషా , ఏఈ పూజిత, వెంకటేష్, శానిటేషన్, కరెంట్, వాటర్ ,డిపార్ట్మెంట్ మేస్త్రిలు, పాల్గొన్నారు.

## గుండె మడకల సీతారాముల స్వామి వారి శంకుస్థాపన లో పాల్గొన్న .....మన్నేటి



**వింజమూరు అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** వింజమూరు మండలం లోని గుండె మడకల గ్రామం సీతారాముల స్వాములవారి దేవస్థానం శంకుస్థాపన కు హాజరైన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గారు మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారు మరియు మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి గారు తో కలిసి పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# అహోబిలంలో వి . ఏ.ఎల్..ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం

**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలం లోని అహోబిలం గ్రామంలో బుధవారం వి ఏ ఎల్ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో భూసార సంరక్షణ, పంట మార్పిడి విధానాలపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఎల్. ఆగ్రోటెక్ కంపెనీ సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎం.డి ఈ. ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కళాశాల నందు నేడు జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి...

చింతల శ్రీనివాసులు



**సీతారామపురం అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల కేంద్రమైన వ్యవసాయ కళాశాల నందు గురువారం జాబ్ మేళ జరుగుతుందని తెలుగుదేశం సీతారాంపురం మండలం కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు ఎంప్లాయిమెంట్ ఆఫీసు మరియు సీడాప్ సంయుక్తంగా గురువారం మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కాలేజ్, ఉదయగిరి నందు ఉ.9:00 గం. నుండి సాయంత్రం 3:00 గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించబడుతుందన్నారు.ఈ జాబ్ మేళ నందు 15 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కలిపిస్తారున్నారు. కావున నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ సదవకాశం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కావున జమండలంలో ఉన్న పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, ఏదైనా డిగ్రీ చదివిన నిరుద్యోగ యువత అందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళ లో పాల్గొనే యువతీ, యువకులు ఆధార్ కార్డ్ జెరాక్స్, బయో డేటా తీసుకురావలేనన్నారు. మరిన్ని వివరములుకు ఫోన్ నంబర్లు 8790118349, 8790117279 ను సంప్రదించండి.

# తిరుపతి పరపతిని, ప్రజల ప్రాణాలను కాపాడండి

ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు వినతి

**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** బంగాళాఖాతంలో అల్పపీడనం తుఫాను గా మారిన కారణంగా గత కొద్ది రోజులుగా వర్షాలు పడుతున్నాయని నేటి నుంచి మరో రెండు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో తిరుపతి పరపతిని కాపాడేలా ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను సంరక్షించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు బుధవారం నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా, స్వచ్ఛ ఆంధ్రలో అవార్డులు అందుకుంటున్న తిరుపతి నగరంలో వర్షం పడితే ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని బ్రతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలలో తుఫానుల కారణంగా భారీ వర్షాలు కురవడం గత కొన్నే ళ్లు గా జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా సైడ్ కాలవలు, వరదనీటి కాలువలను పునర్నిర్మించడం, పూడికతీత పనులు చేపట్టడం, మ్యాన్ హెూల్స్ మరమ్మతులు అలాగే రోడ్లు నిర్మాణంపై నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించి ఉంటే బాగుండేది అన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమనుకుంటే వారిని పునరావాస కేంద్రాలకు తరలించి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందన్నారు. నగరంలో కాలువల నిర్మాణం సక్రమంగా లేదనే విషయం వర్షం పడితే అర్థమవుతుందన్నారు. మాల్వాడిగుండం, కపిల తీర్థం అలాగే కొండ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీటితో అటు ఎస్ వి యూనివర్సిటీ నుంచి ఇటు రుయా హాస్పిటల్, ఎన్జీవో కాలనీ, సంజయ్ గాంధీ కాలనీ, జీవకోన, సుభాష్ నగర్, చంద్రశేఖర్ రెడ్డి కాలనీ, కొత్తపల్లి ప్రాంతాలతో పాటుగా ప్రకాశం రోడ్డు, గాంధీ రోడ్డు, బండ్ల వీధి, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా డిఆర్ మహల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో వరద నీరు పొంగి ప్రవహిస్తుందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా చర్యలు తీసుకోవడంలో నగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో మ్యాన్ హెూల్స్ సరిగా లేవని రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయని ఇటువంటి చోట పాదచారులు, వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. తుడ రోడ్డులో రోడ్డు తవ్వి ఉన్న కారణంగా అక్కడ నీరు చేరి గుంతలు తెలియక ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మత్తు జరుగుతున్న ప్రాంతాల్లో తక్షణం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే త్రాగు నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి పైపులు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. అతి సారా, అంటువ్యాధుల ప్రబలకుండా వర్షం తగ్గిన వెంటనే మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు సిద్ధం కావాలని ఆయన వైద్యాధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు అనారోగ్యంతో వచ్చే ప్రజలు ఏ ప్రాంతానికి చెందిన వారో గుర్తించి అక్కడ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆ ప్రాంతాల్లో పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.



## బాపట్లలో పోలీసు శక్తి టీం విద్యార్థులకు అవగాహన వర్క్‌షాప్ నిర్వహించింది




**బాపట్ల అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాలతో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలోని హెడ్‌క్వార్టర్స్ శక్తి టీం ఎస్సై అనిత బృందం బాపట్ల ఏవివి హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించింది.ప్రధానంగా 'గుడ్ టచ్,బ్యాడ్ టచ్', సైబర్ నేర నివారణ, మత్తు పదార్థాల ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, చిన్న వయస్సులోనే జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు మరియు శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.శిక్షణలలో మహిళలపై విద్యార్థులపై జరుగుతున్న ఆకృత్యాలను శక్తి బృందం ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ఎస్సై అనిత విద్యార్థులను అత్యవసర సదుపాయాల కోసం 100 లేదా112 నంబర్లను వినియోగించాలని సూచించారు. జిల్లా పోలీసులు భద్రతకు సంబంధించిన ఇలాంటివి తరచుగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ అవగాహనలో శక్తి బృందం సభ్యులు వేణు, ముని బాబు, జానకి, స్వప్న,స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# క్షవర వృత్తిదారుల రిలే నిరాహార దీక్షలకుసంపూర్ణ మద్దతు

**గుంతకల్లు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆంధ్రప్రదేశ్ క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ సెలూన్ షాపులను వ్యతిరే కిస్తూ వాటిని తొలగించాలని వాటి వలన వారి ఉపాధి దెబ్బతింటుందని గత రెండు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన కమిటీ నాయకులు సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ఈ సందర్భంగా డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడు తూ క్షవర వృత్తిదారులు వంశపారపరంగా కులవృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందడం జరుగుతున్నది.ఈ వృత్తిలో పట్టణంలో దాదాపు గా 450 షాపులను ఏర్పాటు చేసుకొని 2000 కుటుంబాలు ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు.ఇప్పుడు ఇతర కులాల వారు కార్పొరేట్ సెలూ న్ షాపులను ఏర్పాటు చేస్తూ ఉండడంతో వారి కులవృత్తి అయిన క్షవర వృత్తి దెబ్బతిని వారి ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడినది. వారు గత 50 రోజులుగా వారి కులవృత్తి దెబ్బ తినకుండా జరుపుతున్న పోరాటాల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్ షాపులను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకుంటూ, వారికి ప్రభుత్వ ద్వారా సబ్సిడీ రుణాలను ఇచ్చి క్షవర వృత్తి దారుల షాపులను అభివృద్ధి చేసుకోవడానికి తోడ్పాటు అందించాలని కోరుతూ వారి ఇతర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్,రామాంజనేయులు ఐఎఫ్టియు కమిటీ సభ్యులు రామ్ దాస్,భాష,విశ్వనాథ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మైలవరం నియోజకవర్గం లో 2029లో జరిగే ఎన్నికల్లో వైకాపా పార్టీ తరపున వీరిలో ఎవరికి టికెట్ వస్తుంది

పలువురు కార్యకర్తలు అభిప్రాయం



**జి.కొండూరు:( అక్టోబర్ 22 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో... ఇప్పటివరకు అనేకమంది పోటీ చేసి, కొందరు గెలుపొంది ఉన్నారు. మరికొందరు ఓటమని చవిచూడగా... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి జోగి రమేష్ ఓటమి చెందారు. అయినప్పటికీ జోగి రమేష్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో... పెడన నుంచి పోటీచేసి విజయం సాధించాడు. అలాగే రెండోసారి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రెండోసారి కూడా పెడన నుంచి పోటీ చేసి, విజయం సాధించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు కూడా చేపట్టి ఉన్నారు. గత ఎన్నికల్లో మాత్రం... కూటమి దాటికి తట్టుకోలేక, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందింది. పెడన నుంచి జోగి రమేష్ కూడా ఓడిపోయారు. ఈసారి 2029లో జరిగే ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా... జోగి రమేష్ పోటీ చేస్తానని, బహిరంగానే చెబుతున్నాడు. కానీ మారిన రాజకీయ పరిణామాల రీత్య.... ఈసారి మైలవరం నుంచి జోగి రమేష్ కి టికెట్ రాదని, దేవినేని అవినాష్ పోటీ చేస్తారని కొందరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ దేవినేని అవినాష్ కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే, గెలుపు ఎలా ఉంటుందో అని.... చర్చలు జరుగుతున్నాయి. అలాగే మాజీ శాసనసభ్యులు జేష్ఠ రమేష్ బాబు గతంలో... మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి కొంత కృషి చేశాడని చెప్పవచ్చు. అలాగే మిగిలిన నాయకులను అందరిని కలుపుకొని పోయే విధానంలో.... జేష్ట రమేష్ బాబు మిన్న! అలాగే 1997 సంవత్సరంలో వీటీపీఎస్ లో కార్మికులను పర్మినెంట్ చేయడంలో....ఘనత జేష్ట రమేష్ బాబు కే దక్కిందని చెప్పవచ్చు. అలాగే తారకరామా ఎత్తిపోతల పథకం పనులను నాబార్డ్ ద్వారా, నిధులను విడుదల చేయించి లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ తీయించారు. అలాగే త్రాగునీటి కోసం మైలవరం నియోజకవర్గ ప్రజలు దీర్ఘకాలంగా బాధపడుతుంటే, కృష్ణా జలాలను ఆనాడు జి.కొండూరు వరకు తీసుకువచ్చిన ఘనత జేష్ఠ రమేష్ బాబుకి దక్కింది. ఇలాగే అనేక సమస్యల మీద మైలవరం నియోజకవర్గంలో... అభివృద్ధికి జేష్ట కృషి చేశారు. ఈసారి మైలవరం నియోజవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున.... వైకాపా పార్టీ జేష్ఠ రమేష్ బాబుకి టికెట్ ఇస్తే, గెలుపు సునాయాసం అవుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కల్తీ మద్యం విషయంలో.... జోగి రమేష్ పై అనేక ఆరోపణలు వస్తున్న తరుణంలో.... ఈసారి జోగి రమేష్ కి వైకాపా పార్టీ టికెట్ జోగి రమేష్ కి ఇస్తారా? ఇవ్వరా? అనేది చర్చోపచర్చలుగా... కార్యకర్తల్లో చర్చలు జరుగుతున్నాయి.ఒకవేళ వైకాపా పార్టీ జోగి రమేష్ కి టికెట్ ఇవ్వకపోతే మైలవరం నుంచి ఎవరు పోటీ చేస్తారో? చర్చలు జరుగుతున్నాయి. అలాగే ఒకవేళ గత ఎన్నికల్లో మాదిరిగా జగన్మోహన్ రెడ్డి బీసీ అభ్యర్థికి టికెట్ ఇస్తే, గతంలో పోటీ చేసి ఓడిపోయిన సర్నాలా తిరుపతిరావుకే మళ్ళీ టికెట్ ఇస్తారా? ఒకవేళ బీసీ అభ్యర్థికే టికెట్ ఇవ్వాలని వైకాపా పార్టీ తలిస్తే.... ఒకసారి జి.కొండూరు ఎంపీపీగా గెలిచిన వేములకొండ తిరుపతిరావు,అలాగే రెండోసారి ఎంపీపీగా గెలిచి,ప్రస్తుతం తన సతీమణి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వేములకొండ తిరుపతిరావు పదవులను నిర్వహించారు. అలాగే సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ గా.... కూడా పనిచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో... రాజకీయం అనుభవం కలిగిన వేములకొండ తిరుపతిరావుకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందా? అసలు మైలవరం నియోజకవర్గం నుంచి జేష్ట రమేష్ బాబు కు టికెట్ వస్తుందా? లేక జోగి రమేష్ కి టికెట్ వస్తుందా? లేక దేవినేని అవినాష్ కి టికెట్ వస్తుందా? లేక వేములకొండ తిరుపతిరావు టికెట్ వస్తుందా? లేక సర్నాల తిరుపతిరావు టికెట్ వస్తుందా? లేక ఇలా కాకుండా వేరే మరి ఎవరికైనా, మైలవరం నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వస్తుందో? తెలియాలంటే.... ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే!!!

# పరిశుభ్రత అందరి బాధ్యత

: సీనియర్ పంచాయతీ కార్యదర్శి కానబోయిన లక్ష్మి
స్వచ్ఛతపై కార్మికులకు ప్రజలు సహకరించాలి.
స్వచ్ఛ ఆంధ్ర దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు భాగస్వామ్యం కావాలి.


**విరవాసరం అక్టోబర్ 22 ప్రజాజ్యోతి ప్రతినిధి** : పరిసరాల పరిశుభ్రత గ్రామ ప్రజలు అందరి బాధ్యత అని, పశ్చిమ గోదావరి జిల్లా,వీరవాసరం మండలం,వీరవాసరం గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి కానబోయిన లక్ష్మి అన్నారు.గ్రామ వ్యాప్తంగా చెత్త సేకరణ సమయంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని కార్యదర్శి కానబోయిన లక్ష్మి సూచించారు.విరవాసరం పంచాయితీ కార్యాలయంలో బుధవారం కార్యదర్శి కాన బోయిన లక్ష్మి ప్రజా జ్యోతి పాత్రికేయునితో గ్రామంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు చేపడుతున్న చర్యలను వివరించారు.గ్రామ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం పనులు చేపట్టామని అన్నారు.ముఖ్యం గా వర్షాకాలం సీజన్ కావడం తో వ్యాధుల కాలంగా గుర్తించి ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి ప్రాణాంతకమైన రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలవ లేకుండా చూసుకోవాలని సూచించామని అన్నారు.ప్రజలు కూడా వర్షాలు కారణంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో తడిగా ఉండకుండా పొడిగా ఉండేలా చూడాలని తద్వారా దోమలను నివారించవచ్చు అని తెలియజేశారు,అంతేకాకుండా దోమలు అత్యధికముగా వ్యాప్తి చెందకుండా నివారణకు దోమల మందు పిచికారి, బ్లీచింగ్ చల్లడం వంటి దోమలు నివారణ చర్యలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మరీ ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టామని, స్వచ్ఛ్ ఆంధ్ర దిశగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామని అన్నారు.ఎవరికి వారు తమ ఇంటి పరిసరాల్లో చెత్తవేయకుండా స్వచ్ఛందంగా ఎవరికి వారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రామన్ని పూర్తిస్థాయి ప్లాస్టిక్ నిర్మూలన రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని దానికి అనుగుణంగా ఏ దుకాణంలోనూ ప్లాస్టిక్ కవర్లు అమ్మకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలను అనుసరించి తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టికి పాటు పడుతున్నామని తెలిపారు. మునుముందు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ఎటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రకటించిన ఆ కార్యక్రమంలో విజయం సాధించగలుగుతామని అన్నారు. ప్రజలకు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించి వారి ఆరోగ్యాలు కాపాడుకోవడంతో పాటు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అంతేకాకుండా నూతనంగా వీరవాసరం



మండలం ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మాణిక్య వైభవతి నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేస్తూ ఉదయం 6 గంటల నుంచి పంచాయతీ కార్యదర్శులు తమ విధులకు హాజరయ్యేలా చూస్తూ, ఆమె పంచాయతీ కార్యదర్శుల ప్రోత్సహించడం, పంచాయతీ కార్యదర్శులతో స్నేహభావంతో మెలగడం మంచి పరిణామం అని పేర్కొన్నారు.

# అర్హత కలిగిన దివ్యాంగులను గుర్తించి న్యాయం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరినిటెండెంట్ కు వినతి పత్రం అందజేసిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్

**గుంతకల్లు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** రివెరిఫికేషన్ లో అర్హత కలిగిన దివ్యాంగులను గుర్తించి న్యాయం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరినిటెండెంట్ కు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ బుధవారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పటల్లో దివ్యాంగులు రి వెరిఫికేషన్ సదరం క్యాంపు సర్టిఫికెట్ పున పరిశీలనకు వచ్చిన నిజమైన దివ్యాంగులను గుర్తించి వారి కి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని, చాలా మందికి 40 శాతం పైగా అంగ వైకల్యం కలిగిన వారు రి వెరిఫికేషన్ కొరకు జిల్లాలోని సుదర ప్రాంతాలకు ప్రయాణా లు చేస్తూ వారికున్న అంగవైకల్యం నిరూపించు కోవాల్సి వస్తుందని, ఇబ్బందు లకు గురవుతున్నారని వారికి పెద్ద మనసుతో న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది.అలాగే రివెరిఫికేషన్ సదరం క్యాంప్ సర్టిఫికెట్ కోసం వచ్చే దివ్యాంగులకు నుండి కొందరు మాయమాటలు చెప్పి సొమ్ము చేసుకుంటున్న కొంత మంది స్వార్థపూరిత దళారీల పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అలాంటి వారి నుండి నష్టపోయిన బాధితులు ఎవరైనా తమ




దృష్టికి తెస్తే మోసగించిన వారిపై తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో దివ్యంగుల కమిటీ సభ్యులు విజయ్ పవన్ కుమార్,శంకర్,భాగ్యేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలంలో స్వాతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం




**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం క్షేత్రంలో బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ .. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, అహోబిలం క్షేత్రానికి విచ్చేసే భక్తులకు తమ సంఘం తరపున అన్నదాన కార్యక్రమం చేయడం ఎంత అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహోబిలం రజక అన్నదాన సత్రం ప్రెసిడెంట్, డాక్యుమెంట్ రైటర్ నాగేంద్ర, కమిటీ సభ్యులు చిన్న కమ్మలూరు పుల్లయ్య, ముత్యాలపాడు కోటా లక్ష్మీనరసింహులు, ఆళ్లగడ్డ కు చెందిన సి రమణ, చాగలమర్రి కి చెందిన సుబ్బరాయుడు, బాచుపల్లి పెద్దయ్య, కోదండపాణి, చింతకుంట వెంకటాద్రి, ప్రొద్దుటూరు గడ్డం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 69 వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కు ఎంపికైన ఆళ్లగడ్డ క్రీడాకారుడు...



**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న సాత్రి జయరాజు అనే క్రీడాకారుడు గుంటూరు జిల్లా రేపల్లెలో జరిగిన తైక్వాండో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 28 నుండి నాగాలాండ్ లోని కోహిమాలో జరగనున్న 69 వ స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు జయరాజును బుధవారం ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి అభినందించారు. మౌళి తైక్వాండో అకాడమీ నిర్వాహకులు, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ ఎల్ టి చంద్రమౌళి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జయరాజు ఆళ్లగడ్డ కే గర్వకారణంగా నిలిచారని తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారున్ని ఆమె ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కూడా జాతీయ క్రీడాకారుడు జయరాజును, శిక్షకులు మాస్టర్ ఎల్ టి చంద్రమౌళిని ప్రత్యేకంగా అభినందించారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**అక్టోబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అల్పపీడన ప్రభావంతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రజలు జిల్లా కలెక్టరేట్ లో అధికారులు 0861 2331261, 7995576699 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని, ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు ప్రధానంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు ప్రజలు అందుబాటులో ఉంటారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని, వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటి సమీపంలో ఉండొద్దని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని, ప్రజల భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, ఇనుప స్తంభాలు, గోడలను ముట్టుకోవద్దని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళొద్దని, వర్షాలు తగ్గేంత వరకు సురక్షితంగా ఉండాలని సూచించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం రోజున నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహసిల్దార్ కార్యాలయంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిడిపి, వైసిపి,జనసేన, బిజెపి ఇతర పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో విశ్వనాథ మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ కార్డుల సవరణలో గుర్తింపు సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు అలాగే జనసేన నాయకులు నాగేంద్ర మాట్లాడుతూ టిట్కో గృహాలలో నివసిస్తున్న వారికి అక్కడే ఓటు సదుపాయం కల్పించాలని సూచించారు కార్యక్రమంలో మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వకుల్లా ఖాన్ త్యాగాలు ఎంతో మందికి ఆదర్శం:



**ఆళ్లగడ్డ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** జేఏసీ నాయకులు కేవలం 27 సం....ల వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తుడు,అమరవీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ 125వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోనీ జేఏసీ కార్యాలయంలో బుధవారం జేఏసీ కన్వీనర్ బీరువాల భాషా ఆధ్వర్యంలో కుల సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు కలిసి ఆశ్మతుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాంబశివుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఉరికంబం ఎక్కిన అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్ దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించారన్నారు. అష్ఫాఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారనీ చిన్ననాటి నుండే మంచి చదువరి అయిన అశ్వక్ తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకునీ ఉర్దూ కవిగా రూపొందారనీ అన్నారు. ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాల లో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితుల్కె స్వాతంత్ర సమరంలో చురుకుగా పాల్గొన్నారనీ తన కవితలతో ఎంతోమంది మనసుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నందుకు బ్రిటిష్ వారు అశ్వకుల్లా ఖాన్ ను ఉరి తీశారని తెలిపారు. 27 సంవత్సరాల యవ్వనంలో దేశం కోసం అసువులు బాసిన స్వాతంత్ర సమరయోధుడు అశ్వకుల్లా ఖాన్ ను ఆయన చేసిన త్యాగాలను మనమందరం స్మరించుకోవాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయన జయంతిని గొప్పగా ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెన్నెం సుధాకర్, హక్కుల సంఘం నాయకుడు గౌస్, రాష్ట్ర మాల మహానాడు నాయకులు చక్రవర్తి, చంద్రశేఖర్, జేఏసీ సభ్యులు నూరు బాషా, బైజాన్, బైంగన్, మిర్చి శాస వలీ, యాదవ సంఘం నాయకులు నర్సయ్య, సుబ్బయ్య , జయరాముడు, ప్రముఖ ప్రఖ్యాత సామాజిక కార్యకర్త న్యాయవాది చింతకుంట వలి, అఖిల భారత రజక సంఘం నాయకుడు అమ్మదాల రమణ, కాంగ్రెస్ పార్టీ మోస్ట్ సీనియర్ నాయకుడు జాన్ వెస్లీ, జేఏసీ కన్వీనర్ బీరువాళ్ళ భాషా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 న , గుడ్లూరు మండలం దార కాని పాడు గ్రామానికి చెందిన శ్రీ తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు హత్య చాలా దారుణమైనదని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.

**అక్టోబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** బుధవారం స్థానిక నెల్లూరులో ని రోడ్లు భవనాలు అతిథి గృహములో తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు భార్యకి సుజాతకు ఐదు లక్షల రూపాయల చెక్కును, కుమార్తెలు లహన్వి శ్రీ, తన్వి శ్రీలకు 5 లక్షల రూపాయలు వంతున మరియు తిరుమల శెట్టి భార్గవ నాయుడుకి మూడు లక్షలు తిరుమల శెట్టి పవన్ కుమార్ గా 5లక్ష ల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లక్ష్మీ నాయుడు హత్య ఉదంతం పై తక్షణమే స్పందించి హోం శాఖ మాత్యులు అనిత మరియు పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ, శాసనసభ్యులు శ్రీనివాసరావు లతో కమిటీ వేయడం జరిగిందని కమిటీ తుధి నివేదిక ప్రకారం లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునే చర్యలలో నిన్న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అని తెలిపారు. అందులో భాగంగా నగదు తో పాటు వారి కుటుంబ సభ్యులకు రెండు ఎకరాలు వంతున మొత్తం ఆరు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అంతేకాక పిల్లల చదువులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన తెలిపారు. హత్యాకాండలో వెన్నుపూసకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్న తిరుమల శెట్టి పవన్ కుమార్ కు ఐదు లక్షల రూపాయలు మరియు నాలుగు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని అదేవిధంగా గాయలతో బాధపడుతున్న తిరుమల శెట్టి భార్గవ నాయుడుకు మూడు లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది అన్నారు. హత్య కేసు పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటుచేసి వీలైనంత త్వరగా నేరస్తులకు శిక్షపడే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. వాస్తవానికి లక్ష్మీ నాయుడు మరియు హరిశ్చంద్రప్రసాదులు స్నేహితులని కొన్ని లావాదేవీలలో వచ్చిన తేడాల వల్ల హత్య చేయడం జరిగిందన్నారు. పిల్లలకు చెల్లించిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ రెండో తారీఖున జరిగిన హత్యా ఘటన ఒక విషాద గాదాని, ఇద్దరు స్నేహితులు మధ్య వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో హత్య జరిగింది అన్నారు. జరిగిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునే విధంగా కమిటీ వేయడం జరిగిందని కమిటీ నివేదిక మేరకు నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి వారి కుటుంబ




సభ్యులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బాధితురాలు శ్రీమతి సుజాత మాట్లాడుతూ ఇది కేవలం వ్యక్తిగత కక్షలతో జరిగిందని రాజకీయ అంశాలు ఏమీ లేవని ఆమె తెలిపారు. హత్య జరిగిన తదుపరి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం .శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలక సంస్థ అధికారుల సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అక్టోబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి)** గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు నెల్లూరు నగరాన్ని అతలాకుతలం చేస్తున్నప్పటికీ నగర పాలక సంస్థ అధికారులు అన్ని ముందస్తు చర్యలు తీసుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగర ప్రజలకు సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కొనియాడారు. చిన్న వర్షానికే ఇబ్బందులు పడే నగర ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో అధికారులు పగలు, రాత్రి లేకుండా కష్టపడి పని చేశారు. పది డివిజన్లలో సిబ్బంది ని 3 షిఫ్ట్ లుగా విభజించి మురుగునీరు, పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ద పెట్టి చర్యలు చేపట్టారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలైన అభిరామ్ హోటల్ సెంటర్, వి ఆర్ సి సెంటర్, లీలామహల్ సెంటర్, లక్కీ షాపింగ్ మాల్ సెంటర్, సండే మార్కెట్ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువల శాశ్వత నిర్మాణాలను తాత్కాలికంగా తొలగించి డ్రైనేజి సిస్టం ను సరిచేశారు. దాంతో పడిన నీరు పడినట్లుగా కాలువలు ద్వారా వెళ్లాయి. అదేవిధంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేట్, రామలింగాపురం, మాగుంట లే అవుట్



ప్రాంతాల్లోని అండర్ పాస్ ల వద్ద బయటి ప్రాంతాల నీరు చేరకుండా డైవర్షన్ చర్యలు తీసుకున్నారు. దాంతో నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆటంకం లేకుండా తమ దైనందిత కార్యకలాపాలు సాగించారు. అదేవిధంగా నగరం లోని ప్రధాన కాలువల్లో సిల్ట్ తీసివేయడంతో వర్షపు నీరు సాఫీగా సాగింది. గతంలో చిన్నపాటి వర్షానికి ఇబ్బందులు పడే ప్రజలు ప్రస్తుత భారీ




వర్షాలకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడం తో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ నందన్ సేవలను స్ఫూర్తి గా తీసుకుని అధికారులందరూ విపత్తు సమయంలో చొరవ తో పనిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణకు గురైన 700 ఎకరాల వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకున్నాం.

**అక్టోబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** వైజాగ్ ఎన్టిపిసిలో 319 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించాం. కర్నూల్ లో వక్ఫ్ భూమి కి చేసిన అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా 28 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ప్రారంభిస్తున్నాం. రానున్న విద్యా సంవత్సరంలో 500 మంది విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందిస్తాం. వక్ఫ్ ఆస్తులు దేవుడి ఆస్తులు, ముతవల్లీల ఆస్తులు కాదు. మీరు మ్యానేజర్ లు మాత్రమే. కబ్జాదారుల కబంధహస్తాల్లో ఉండి ఎన్నో ఏళ్ల నుంచి లీజుకు ఇవ్వని భూములను లీజు కు ఇచ్చాం. వక్ఫ్ బోర్డ్ ఆదాయాన్ని రెండింతలు పెంచాం. షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రాష్ట్రంలోని 32 వక్ఫ్ సంస్థల నూతన మేనేజింగ్ కమిటీలు, ముతవల్లిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వక్ఫ్ భూములు దేవుడి భూములని ముతవల్లీల భూములు కాదని ముతవల్లీలు కేవలం మేనేజర్లు మాత్రమేనని అన్నారు. వక్ఫ్ సంస్థలను రక్షించి, అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచాల్సిన బాధ్యత తమ పై ఉందని అన్నారు. వక్ఫ్ ఆస్తులను తక్కువ అద్దెలకి ఇచ్చి సమాజ సేవ చేస్తున్నాం అనుకోవద్దని ఆదాయాన్ని పెంచి దానిని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని అన్నారు. మార్కెట్ విలువ పదివేలు ఉంటే వక్ఫ్ ఆస్తులను వెయ్యి, రెండు వేలకు అద్దెలకు ఇచ్చి ఉన్నారని, ఇది ముస్లిం సమాజానికి ద్రోహం చేయడమేనని అన్నారు. ఈ ఏడాది కాలంలో ఆక్రమణలకు గురైన 700 ఎకరాల వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకున్నామని, వైజాగ్ లో 319 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించామని తెలిపారు. కర్నూల్ లో వక్ఫ్ ఆస్తి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేశామని తెలిపారు. కబ్జాదారుల కబంధహస్తాల్లో ఉండి ఎన్నో ఏళ్లుగా లీజుకు ఇవ్వని



భూములను లీజుకు ఇచ్చామని వక్ఫ్ బోర్డ్ ఆదాయాన్ని రెండింతలు పెంచామని తెలిపారు. ప్రభుత్వ అధికారి విధులకు ఆటంకం కలిగిస్తే ఏ చట్టం అయితే అమలవుతుందో, ముతవల్లీలకు ఆటంకం కలిగించినా అదే చట్టం అమలవుతుందని, అన్నారు ధైర్యంగా పనిచేయాలని అన్నారు. తాలిం ఏ హునర్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 28 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, కేవలం టైలరింగ్ తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఆగవని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మేము ఉన్నా లేకున్నా ఈ కార్యక్రమం ఆగకుండా వ్యూహం రచిస్తున్నామని తెలిపారు. ప్రతి మేనేజింగ్ కమిటీ, ప్రతి ముతవల్లి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో 500 మంది ప్రతిభావంతులైన ముస్లిం విద్యార్థులను టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందించబోతున్నామని తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సభ్యులు బెపారి జాకీర్ అహ్మద్, సీఈవో మొహమ్మద్ అలీ పాల్గొన్నారు.

## వర్షాల ప్రభావంపై కలెక్టర్లతో హోం మంత్రి సమీక్ష

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జిల్లాల పరిస్థితిపై సమీక్ష



**బాపట్ల అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విభాగాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. బుధవారం అమరావతిలోని తన కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో బాపట్ల జిల్లా తరఫున కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పాల్గొన్నారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తీర ప్రాంతాలతో పాటు తొమ్మిది జిల్లాల్లో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి వివరించారు.మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరిస్తూ, తీర ప్రాంతాల్లో ప్రజలకు ముందస్తు ప్రచారం చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆమె సూచించారు. చెట్లు పడిపోవడం, విద్యుత్ లైన్లు తెగిపోవడం, రహదారులు దెబ్బతినే పరిస్థితుల్లో వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో అవసరమైన యంత్రాలు, సిబ్బంది సిద్ధంగా ఉండేలా పర్యవేక్షించాలని, అత్యవసర సహాయ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, సీపీఓ షాలెమ్ రాజు, విపత్తు నిర్వహణ విభాగం అధికారులు షేక్ షఫీ, పోలీస్ విభాగాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** విజయవాడలో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన ఘటన గురించి చర్చించి దీనిమీద ఎక్కడైతే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అవమానపడ్డారో అక్కడే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని తీర్మానం చేశారని ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల రాజా అలాగే గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవుల భాస్కర్ అలాగే రాజుపాలెం మండలం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చిన్నయ్య లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా కడప జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యములకు సెలవు- డిఇఓ

**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం, పాఠశాలల ఉపాధ్యాయులకు , ప్రధానోపాధ్యాయులకు, ఉప విద్యాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు తెలియజేయడం ఏమనగా, నిరంతరాయంగా వస్తున్న వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని యాజమాన్యముల (ప్రభుత్వ/ప్రైవేటు) పాఠశాలలకు రేపు అనగా 23-10-2025 వ తేదీ న కడప జిల్లా డీఈవో శంషుద్దీన్ సెలవు దినంగా ప్రకటించడం జరిగినది.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..



**నెల్లూరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** అల్పపీడన ప్రభావంతో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రజలు జిల్లా కలెక్టరేట్ లో అధికారులు 0861 2331261, 7995576699 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని, ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అన్ని శాఖల అధికారులు ప్రధానంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు ప్రజలు అందుబాటులో ఉంటారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని, వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించేటప్పుడు వాటి సమీపంలో ఉండొద్దని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని, ప్రజల భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, ఇనుప స్తంభాలు, గోడలను ముట్టుకోవద్దని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారిని సంప్రదించాలని పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళొద్దని, వర్షాలు తగ్గేంత వరకు సురక్షితంగా ఉండాలని సూచించారు.

# అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

ఈనెల 23 నుంచి 25 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు
మత్స్యకారులు వేటకు వెళ్లరాదు
24 గంటలు పని చేసేలా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కంట్రోలు రూం నెంబర్లు : 0861 2331261, 7995576699
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**అక్టోబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ నుండి అతి భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉండనున్న నేపథ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేస్తూ..ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై బుధవారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాల ను గుర్తించి తరలించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలు ఆగిపోయే వరకు సెలవులు మంజూరు చేయమన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి అందులో షిఫ్ట్ సిస్టం లో పని చేసే విధంగా సిబ్బందిని నియమించామన్నారు. ప్రజల నుండి కంట్రోల్ రూమ్ కి కాల్స్ వచ్చిన వెంటనే తగు సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైన వాటర్ లాగింగ్ ఉంటే వెంటనే ఆ నీటిని క్లియర్ చేయాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండాలన్నారు. చెరువులు, కాల్వలు, ప్రాజెక్టుల వద్ద సిబ్బందిని ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తనకు తెలియచేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్లు: జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, నెల్లూరు కంట్రోల్ రూమ్ : 0861 2331261, 7995576699 భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు చేసిన సూచనలు : భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలి. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హోల్స్ కు దూరంగా ఉండాలి. భారీవర్షం పడేప్పుడు బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ క్రింద ఉండరాదు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద ఉండరాదు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లో ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన ఇసుక బ్యాగ్స్ ను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం. పూరి గుడిసెలు, పాత మిద్దెలు, మట్టితో కట్టిన ఇళ్ళల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయండి వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు.. తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు.



విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు .గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను. వర్షం పడుతున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెల్లాలి.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ



**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** భారీ వర్షాల నేపథ్యంలో వాగులు, వంకలు, నదులు మరియు లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ జిల్లా పోలీసు సిబ్బందిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల యందు ఉన్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. తగిన ముందు జాగ్రత్త చర్యలను ప్రజలకు సూచిస్తున్నారు. విద్యుత్ తీగలను, కరెంట్ పోల్ లను తాకరాదని, వాటికి దగ్గరగా కూడా వెళ్లవద్దని ప్రజలను కోరుతున్నారు. నీటితో నిండిన రహదారులు, వంతెనలు దాటేందుకు ప్రయత్నించకండని చెబుతున్నారు.ఎస్.పి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు, వంకలు, వంతెన ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

## ఈ నెల 24న విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ,తాడివలస సబ్ స్టేషన్ నిర్వహణ ల ,ఇతర మరమ్మత్తుల చేయుటకు సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఈ నెల 24 శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయా సబ్ స్టేషన్ పరిధిలో గల పొందూరు పంచాయతీ రాపాక , కొంచాడ పంచాయతీ , తండ్యాం పంచాయతీ , మలకాం పంచాయతీ , లైదాం ,సిరిపురం , గోకర్ణ పల్లి ,గోరింట , తాడివలస , గంగ్రేడు ,లచ్చయ్య పేట ,వాల్తేరు పరిధిలో గల ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

# ఖాదర్ పూర్ లో రైతులకి అందుబాటులో బి ఆర్ సి సెంటర్..






పకృతితో వ్యవసాయం చేయండి అధిక దిగుబడులు సాధించండి..!
బి ఆర్ సి సెంటర్ ఓనర్ హరి అభినందిస్తున్న రైతులు..!
మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్ సర్పంచ్ కృష్ణారెడ్డి, డి ఎం ఎం టి ఎన్.వి లక్ష్మమ్మ

**మర్రిపాడు అక్టోబర్22(ప్రజాజ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన మర్రిపాడు కూతవేటు దూరంలో ఖాదర్ పూర్ గ్రామంలో రైతులకి అందుబాటులో ఉండేటట్టు బి ఆర్ సి సెంటర్ ఓపెన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ సి సెంటర్ దగ్గర పకృతి వ్యవసాయం చేసిన కషాయాలు అన్ని రకాల పకృతి వనరుల కషాయాలు,ద్రావణాలు, లింగార్శక బుట్టలు,పసుపు, తెలుపు అట్టలు పిఎండిఎ కిట్స్ ,కిచెన్ గార్డెన్ కిట్స్, నీమాస్త్రం, పేడ ఇంగవా ద్రావణం,చేప బెల్లం ద్రావణం,కోడుగుడ్డు, నిమ్మకాయ ద్రావణం,బీజామృతం,ఘన ద్రవ జీవమృతం, పంచ గవ్వ మొదలైన కషాయాలు బి ఆర్ సి సెంటర్లో అందుబాటు ఉంటాయని ఆయన తెలిపారు ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్, గ్రామ సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి, డి ఎం ఎం టి ఎన్.వి లక్ష్మమ్మ పాల్గొనీ రిబ్బన్ కట్ ఆయన చేతుల మీదగా బి ఆర్ సి ఓపెన్ చేయడం చాలా సంతోషమని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పకృతి వ్యవసాయం పై మొగ్గ చూపుతుందని ఆయన అన్నారు. పకృతి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడును తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని మంచి ఆహారం తినొచ్చని ఆయన అన్నారు గత 40 సంవత్సరాల క్రిందట మన గ్రామంలలో ఎరువులతో పండించిన పంటలు తిని ఏ జబ్బు రాకుండా ఇప్పుడు కూడా 70 సంవత్సరాలు వయసు వచ్చినా రైతులు పని చేస్తున్నారంటే దానికి కారణం ఎరువుతోనే పండించిన పంటలు తినడం వల్లే కనుక మనమందరం కూడా పకృతి వ్యవసాయం పై ముగ్గు చూపాలని మన ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్, బాలకిషోర్ ఎల్ టు బి. రవి, దుద్దుగుట్ట కుమారి, సిడిఎఫ్ రమణయ్య, ఎల్ శ్రీ నవ్య, వెంకట సుధా, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.


**తహశీల్దార్ ఫజిహా..**





**సీతారామపురం అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** రుతుపవనాలతో సీతారామపురం మండలం వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఫజిహా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దని ఆమె సూచించారు .వర్షంతో ఇబ్బందులుంటే వెంటనే స్థానిక విఆర్ఓ కి లేదా సచివాలయం ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మండలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.వర్షాలు పడుతున్న తరుణంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారించడానికి అధికారులు సమష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, వరదనీరు పంపించే వ్యవస్థను సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్ లో పగటి వేళ డ్యూటీలో ఉన్నా రెవెన్యూ అధికారులు ఆర్ఐ సుభాని, పోలీస్ శాఖ సిబ్బంది కానిస్టేబుల్ ప్రవీణ్ విజయ్ ఉన్నారు.

# శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి సేవలో మంత్రి ఆనం ఎమ్మెల్యే కాకర్ల.





ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రచించిన, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..!
శ్రీవారి ట్రస్టు ద్వారా నిధులను సమకూర్చి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..!
మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!

**దుత్తలూరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి సేవలో దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ తరించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కొండ వద్ద శ్రీ వెంగమాంబ తల్లి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే అక్కడ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు. అభివృద్ధికి అవసరమైన నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ట్రస్టు ద్వారా సమకూర్చేందుకు కృషి చేస్తానని మంత్రి ఆనం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో కోటి రూపాయలతో శ్రీ సీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి మంత్రితో కలిసి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా మొదటి అడుగు శ్రీ వెంగమాంబ తల్లి ఆలయం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నర్రవాడ శ్రీ వెంగమాంబ ఆలయం ఉదయగిరి లోని ఉదయగిరి కోట శ్రీ రంగనాయకుల దేవాలయం, ఘటిక సిద్దేశ్వరం దేవాలయాలను కలుపుతూ టూరిజం డెవలప్మెంట్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి ఆనం సహకారం మరువలేనిది అని, దేవాదాయ శాఖ మంత్రి మన నెల్లూరు వాసి కావడం అదృష్టమన్నారు. బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే ప్రణాళికలు రచించి, ఆ విధంగా ముందుకు వెళ్లి, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మల్లంపాటి గురవయ్య నాయుడు, గిరి నాయుడు, ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి, ఉండేలా గురువారెడ్డి, ఆంజనేయులు రెడ్డి,ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## జొన్నవాడలో ఆకాశ దీపోత్సవం..



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి న్యూస్)** జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి , సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి , పాలక మండలి సభ్యులు ఆకాశ దీపోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారి ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక కంచు పాత్ర లో దీపం ను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆకాశ దీపోత్సవం ను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి , పాలక మండలి సభ్యులు శ్రీ కీలుకుప్ప శ్రీనివాసులు , శ్రీ ముంగర సుధాకర్ , ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...



రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య



**మర్రిపాడు అక్టోబర్22 (ప్రజా జ్యోతి న్యూస్)** భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంటలు నీటి మునిగిన ముస్తాపురం, పాతాళపల్లి, గోవిందంపల్లి, ఉప్పలపాడు గ్రామాలో ఉండే పొలాలను సిపిఎం పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించడం జరిగింది. రైతులు నాయకుల ముందర కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంకయ్య మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంట, వేరు శనగ పంట పూర్తిగా నీట మునిగినాయని ఈ వర్షాల కారణంగా ఎకరాకు 40 వేల రూపాయలు రైతులు నష్టపోయారని అన్నారు.ప్రభుత్వం వెంటనే రైతులను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు.సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ తడిసిన ధాన్యాని ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. అనంతసాగరం మండల లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలో కేవలం అధికార పార్టీ వారు చెప్పిన వారికే కొనుగోలు చేస్తున్నట్లు, తమ ధాన్యం కొనాలని రైతు అడిగితే మీరే మిల్లర్ లతో మాట్లాడుకోవాలని లేకుంటే దళారులకు అమ్ముకోవాలని చెబుతున్నారని, కొనుగోలు కేంద్రాలో లోడు ధాన్యం ఎత్తడానికి కమిషన్లు అడుగుతున్నారని తమ వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే వరకు వారికి సిపిఎం పార్టీ మరియు రైతు సంఘం అండగా నిలబడి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జక్రయ్య,నాగులూరు వెంకటేష్, రైతు సంఘం అనంతసాగరం మండల అధ్యక్షుడు నరసింహా రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా బిసి విభాగం ఆధ్వర్యంలో కడప నగరంలోని బిసి భవన్ సందర్శించిన పార్టీ బీసీ సంఘ నేతలు



**అక్టోబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ కడప జిల్లా ప్రతినిధి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నేటపల్లి శివరామ్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ యాదవ్, ఇతర నాయకులు, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కడపలో అత్యాధునిక వసతులతో బిసి భవన్ నిర్మాణం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం లో విస్మరణకు గురైన బిసి భవన్. కడపలో బీసీ భవన్ నిర్మాణానికి కృషి చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,కడపలోని నాయకుల సహకారంతో 6 కోట్ల రూపాయల వ్యయంతో బిసి భవన్ నిర్మాణం పూర్తి. పేద బిసి విద్యార్థులకు అందాల్సిన వసతులు, స్టడీ సర్కిల్, ఇతర సదుపాయాలు మరచిన ప్రభుత్వం. బిసి భవన్ ను పేద బిసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలి. బీసీ భవన్ లో దొంగలు పడ్డారు ప్రక్షాళన చేయాలి ప్రస్తుతం ఉన్న బీసీ భవన్ కమిటీ రద్దు చేయాలి 50 లక్షలు నిధులు మంజూరు చేస్తే అన్ని వసతులు కల్పించవచ్చు నిధులు మంజూరు చేయకుంటే కూటమి ప్రభుత్వం పైన తిరుగుబాటే రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తాం. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కడప నగర అధ్యక్షులు గంగరాజు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిందే రవిచంద్ర సంపత్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైస్సార్సీపీ కోటి సంతకాల కార్యక్రమం.



**గుత్తి ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 22** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణం లోని కే ఎం ఫంక్షన్ హాల్ నందు బుధవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైస్సార్సీపీ కోటి సంతకాల లో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షడు అనంత వెంకటరామిరెడ్డి , జిల్లాఎన్నికల అబ్జర్వార్ తిప్పిస్వామి గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వై.వెంకటరామ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వారికి వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు నేమతాబాద్ రఘునాథరెడ్డి గజమాల వేసి ఘనంగా సత్కరించారు .అనంతరం వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలని ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 60 వేల వరకు సంతకాలు సేకరించాలని అనంతరం రాష్ట్రంలో కోటి సంతకాలు పూర్తయిన తరువాత మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, నియోజకవర్గం సమన్వయకర్తలతో కలిసి గవర్నర్ కి సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ వన్నూర్ బీ ,మున్సిపల్ వైస్ చెర్మన్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి,ఎంపీపీ విశాలాక్షి,వైసీపీ స్టేట్ పంచాయతీరాజ్ వింగ్ జాయింట్ సెక్రటరీ సివి. రంగారెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి,గుత్తి పట్టణ మరియు మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,గంగరాజు,మండల మరియు పట్టణ ఉపాధ్యక్షులు నేమతాబాద్ రఘునాథరెడ్డి, రంగస్వామి ,మాజీ పట్టణ మండల కన్వీనర్లు హుస్సేన్ పీరా,గోవర్ధన్ రెడ్డి,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోన మురళీధర్ రెడ్డి,ప్రవీణ్ యాదవ్ ,మైనుద్దీన్,గురు ప్రసాద్ యాదవ్, మల్లయ్య యాదవ్,బేడల వెంకట్రాముడు, అన్సర్, సుభాష్ రెడ్డి , మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు యువనాయకుడు మహమ్మద్ షఫీ,మహిళా సీనియర్ నాయకురాలు డాక్టర్ శాంతి ప్రియా ,శ్రీదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు హేమలతా రెడ్డి,కౌన్సిలర్లు వరద రాజులు, నజిర్, శివ, రమణ ,నరేష్, నాయకులు దస్తగిరి,రామాంజి,వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,,వైసిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ కటిక అన్వర్, వైసిపి మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ కటిక మున్వర్, డిష్ అన్వర్,వైసీపీ జిల్లా మైనారిటీ నాయకులు వైఎండి ఫయాజ్, వెల్డింగ్ రవూఫ్, అబ్దుల్,బ్రహ్మకుమార్,కోట వెంకటేష్, మరియు గ్రామాల సర్పంచ్ లు ,ఎంపీటీసీలు ,ప్రజాప్రతినిధులు ,వైసీపీ గుంతకల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయకులు, మరియు, పామిడి పట్టణ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడపరాదు ఎస్సై టి .రామకృష్ణ



**తాళ్లపూడి ,అక్టోబర్22, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రధాన రహదారిలో వాహనదారుల రికార్డులను తనిఖీ చేసిన ఎస్సై. టి రామకృష్ణ ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా వాహనానికి సరైన రికార్డు, లైసెన్స్, పొల్యూషన్ తదితర కాగితాలు కలిగి ఉండాలని అన్నారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడ్ చేయరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలాన్నారు ప్రతిరోజు సాయంత్రం సమయంలో ప్రధాన మార్కెట్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. బుధవారం పలు ద్విచక్ర వాహనదారులకు చలానాలు విధించడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ విధులలో భాగంగా ఎస్సై తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## చౌకదుకాణం తనిఖీ చేసిన కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు



**బాపట్ల అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల మండలంలోని తోటవారి పాలెం గ్రామంలో ఉన్న చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణ గోడౌన్ పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, పైకప్పు రంధ్రాలతో ఉండటంతో బియ్యపు గోతాలు తడిచే ప్రమాదం ఉందని గమనించారు. ఆ ప్రాంతం చిత్తడిగా మారిందని, గుంతలు ఏర్పడినందున గోడౌన్‌ను తక్షణమే ఖాళీ చేసి వేరే ప్రదేశానికి మార్చాలని చీరాల తహసిల్దార్‌కి ఆదేశాలు జారీ చేశారు.దుకాణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విఆర్ఓకు సూచించిన కలెక్టర్, దుకాణ డీలర్‌కు తగిన నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఇంతకుముందు ఆయన తోటవారి పాలెం గ్రామ సచివాలయాన్ని కూడా పరిశీలించి, వర్షాల ప్రభావం ఉన్న తీరప్రాంత గ్రామాల వివరాలను ఆరా తీశారు. అధిక వర్షపాతం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని చీరాల ఆర్డీవోకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్ గోపికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముప్పిడి ఆదేశాలతో కళాశాల పరిసరాలు శుభ్రం



**తాళ్లపూడి, అక్టోబర్22, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో ఉన్న కాలేజీ ఆవరణను మంగళవారం రాత్రి కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి.వెంకటేశ్వరరావు పరిశీలించారు కాలేజీ గేటుకు ఎదురుగా ఉన్న చెత్తను గమనించిన ఎమ్మెల్యే కాలేజీ పరిసరాలు చూసి పంచాయతీ కార్యదర్శి పై అసహనం వ్యక్తం చేశారు . కాలేజ్ పరిసరాలు చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అలాగే చెత్త ను తొలగించాలని డ్రైనేజీ నీరు నిల్వ లేకుండా చూడాలని సచివాలయ సెక్రటరీ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వేగేశ్వరపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాలేజీ సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయించి చెత్తను తొలగించడం జరిగిందని పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, మారిశెట్టి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు

## త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**- సిబ్బందితో ముమ్మరంగా పైప్ లైన్ మరమ్మత్తుల**

**- పంచాయతీ ఈ.ఓ కింతలి మోహన్ బాబు**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు గ్రామ పంచాయతీకి త్రాగునీరు సరఫరా చేసే పంపింగ్ లైన్ కొల్లిపేట దగ్గర ఇటీవల మరమ్మత్తులకు గురి అయింది. దీంతో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా అందకపోవడంతో పంచాయతీ వాసులు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు స్వయంగా పర్యవేక్షించి సిబ్బందితో పైప్ లైన్ మరమ్మత్తులను ముమ్మరంగా చేయించారు. మోటార్ సహాయంతో కాలువలో ఉన్న నీటిని తోడించి పైప్ లైన్ మరమ్మత్తులు చేశారు. మరమ్మత్తులు పూర్తి అయినప్పటికీ విద్యుత్ సరఫరా అందకపోవడంతో పరిశీలన చేయడం జరగలేదని ,గురువారం ఉదయం పరిశీలించిన అనంతరం పంచాయతీ వాసులకు నీటిసరఫరాకు ఎటువంటి అంతరాయం ఏర్పాడదని యధావిధిగా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని ఈ. ఓ తెలిపారు.

## బాపట్లలో డ్రైనేజీ, ట్రాన్స్ఫార్మర్ పనులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శంకుస్థాపన



**బాపట్ల అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.మొదటగా పట్టణంలోని 34వ వార్డు శ్రీకృష్ణ దేవాలయం సమీపంలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ పట్టణంలో నీటిమునిగే సమస్యలు నివారించేందుకు, పారిశుధ్య పరిస్థితులు మెరుగుపర్చేందుకు డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యమని తెలిపారు.తదుపరి 14వ వార్డు కారుమూరి హనుమంతరావు కాలనీలో లో-ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోట నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రత్యేక పంచాయతీ చేయమని అధికారులకు వినతిపత్రం అందించిన...





గ్రామ యువత

**ఉదయగిరి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి మండల పరిధిలోని తిరుల పురం పంచాయతీలో ఐదు గ్రామాలు కలిసి ఉన్నాయి ఈ ఐదు గ్రామాలకు సంబంధించి తిరుమలాపురంను పంచాయతీగా గతంలో నియమించడం జరిగింది . తిరుమలపురం దుంప వారి పల్లి కి ఎస్టీ కాలనీ సుజాతనగర్ కి దాదాపు 11 కిలోమీటర్లు దూరం ఉంది తిరులాపురం పంచాయతీలో ఉన్న దుంప వారి పల్లి సుజాతనగర్ ఎస్టి కాలనీ ఈ రెండు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో ఉన్నాయి కాబట్టి తిరుమలాపురం పంచాయతీలో నుండి దుంప వారి పల్లి ఎస్సీ కాలనీనీ సుజాతనగర్ ఎస్టి కాలనీ రెండు గ్రామాలకు ఒక పంచాయతీగా ప్రత్యేకించాలని ఉదయగిరి మండలం తిరులాపురం పంచాయతీ నుండి దుంప వారి పల్లి ఎస్సీ కాలనీ వాసులు సుజాతనగర్ ఎస్టీ కాలనీ వాసులు రెండు గ్రామాల ప్రజలు మా గ్రామాలను తిరులాపురం పంచాయతీలో నుండి వేరు చేయాలి అని మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో కి డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి కి మరియు తిరుమలపురం పంచాయతీ కార్యదర్శి కి రెండు గ్రామాల ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది తిరుమలపురమునకు 11.2 కిలోమీటర్ల ఉన్నందున మా రెండు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ప్రభుత్వం సంబంధించిన ఏ పథకం గాని ఏ పని అయినా మాదాక రావడంలేదని మా రెండు గ్రామాలు తప్ప మిగతా మూడు గ్రామాలు చక్కగా అభివృద్ధి చెందాయని వెనకబడిన మమ్మల్ని ఇకనైనా గుర్తించి మా రెండు గ్రామాలను తిరుమలపురం నుండి వేరు చేసి మాకు ప్రత్యేక పంచాయతీ నియమించాలని ప్రభుత్వా నిబంధనల ప్రకారం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ యం యస్ (542 ) జీవో నెంబర్ యం యస్ (32) ప్రభుత్వం జారీచేసిన దాని ప్రకారమే మా రెండు గ్రామాలను ప్రత్యేకంగా ఒక పంచాయతీ చేయాలని వారు కోరారు ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఒక పంచాయతీ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మిగతా గ్రామాలను ఒక పంచాయతీగా వేరు చేయాలి అని ప్రభుత్వ ఆదేశాల మేరకే మా గ్రామాలను రెండు ఒక పంచాయతీగా చేసి మాకు ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహించి ఆమోదం తెలిపిన సభ్యులు ప్రకారం తీర్మానం చేయాలని గ్రామస్తులు కోరడం జరిగింది కానీ గ్రామ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కానీ డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి కానీ మరియు తిర్లాపురం పంచాయతీ కార్యదర్శి కానీ మా గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా తమకు పట్టి పట్టనట్టు మా పంచాయతీ వేరు చేయడానికి కూడా ఇష్టపడడం లేదు మా రెండు గ్రామాలను విడగొట్టడానికి ఒప్పుకోవడం లేదని దానికి మండల అధికారులు పంచాయతీ అధికారులు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని మా గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెనకబడి ఉన్న అవేవీ వారికి పట్టవు. రెండు గ్రామాల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కోవూరు నియోజకవర్గ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..!
- గతనుభవాల నేపథ్యంలో పెన్నా కరకట్టల పటిష్టత పై దృష్టి సారించండి...!
- గ్రామాలలో తాగునీటి ట్యాంకులు నింపి వుంచండి...!
- లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి..!
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 22(ప్రజా జ్యోతి న్యూస్)** ఓ వైపు విస్తారంగా కురుస్తున్న వర్షాలు మరోవైపు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కోవూరు నియోజకవర్గ ప్రజలు మరియు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు సూచించారు. సోమశిల జలాశయం నుంచి భారీ ఎత్తున వరద నీరు వస్తుండడంతో నియోజవర్గ పరిధిలోని పెన్నా నది పరివాహక ప్రాంతాల్లోని కరకట్టల పటిష్టత పై దృష్టి సారించాలని ఆమె అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముందు జాగ్రత్తగా తీర ప్రాంత గ్రామాలైన మైపాడు, గంగపట్నం, రామతీర్థంలలో సైక్లోన్ షెల్టర్లను తుఫాను బాధితుల కోసం సిద్ధం చేయాలని కోరారు. భారీ వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరేట్ లో అధికారులు 0861 2331261, 7995576699 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారని, ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు ప్రజలు అందుబాటులో ఉంటారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని, వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహించే టప్పుడు వాటి సమీపంలో ఉండొద్దని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలకు దూరంగా ఉంటూ ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలని, ప్రజల భద్రతకు ప్రభుత్వ అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. తడిచిన విద్యుత్ స్తంభాలు, ఇనుప స్తంభాలు, గోడలను ముట్టుకోవద్దని సూచించారు. తుఫాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం జరగనున్న నేపథ్యంలో గ్రామాలలోని వాటర్ ట్యాంకులు నీళ్లతో నింపి పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిత్యం అందుబాటులో ఉంటారని, ఎలాంటి సమస్య ఉన్నా వారిని సంప్రదించాలని



పేర్కొన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తీరప్రాంత మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్ళొద్దని, వర్షాలు తగ్గేంత వరకు సురక్షితంగా ఉండాలని సూచించారు.

# మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడం మానుకోవాలి.

ప్రయివేటీకరణ పేదలకు వైద్యం దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర.
ఆచంట నియోజకవర్గం
పోడూరు మండలం తూర్పుపాలెం లో నిర్వహించిన కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రమాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు.






**పోడూరు, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని పేదలకు వైద్యం ఖరీదు అయిపోతుందని మాజీ మంత్రి శ్రీరంగనాథ రాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పు పాలెం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రయివేటికరణ చేయొద్దు అంటూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వములో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను తీసుకువస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజలకు ఉచితముగా వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆనాడు మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పెడితే నేడు అనారోగ్య శ్రీ గా మార్చేసి ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకుండా పేదలకు వైద్యం దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వానికి పేదల శ్రేయస్సు కంటే ఆ పార్టీ నాయకుల క్షేమమే ముఖ్యమని దుయ్యబట్టారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రజలను ప్రైవేటు ఆసుపత్రులకు బలిచ్చే కార్యక్రమం వెంటనే ఆపాలి, విద్యా వైద్యం రంగాలను ప్రైవేటు యాజమాన్యాల క్రిందకు తీసుకువెళ్లి విద్యార్థుల పేదల జీవితాలలో చలగాటం ఆడేందుకు సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజా పోరాటాలతో అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఈ ప్రభుత్వం బాధ్యతారహితంగా తీసుకున్న నిర్ణయంపై సర్కారు మెడలు వంచి దానిని ఉప సంహరించుకునే వరకు వెనుకడుగు వేయబమని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని బలిపీఠం మీద పెడితే బాధ్యత యుతమైన ప్రతిపక్షముగా సహించేది లేదని ప్రజా ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగా భావించాలే కానీ, కుటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి నాణ్యమైన వైద్యం పొందే పేదవాడి హక్కును కాలరాసిందని మండిపడ్డారు.నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని నాణ్యమైన వైద్యం కోరుకోవడం రాష్ట్ర ప్రజల ప్రాథమిక హక్కు అని వాటిని కూడా నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని 16 నెలల్లోనే స్పష్టమైనది అన్నారు. అనంతరం పెనుమంట్ర మండలం నెగిపూడి గ్రామంలోను,ఆచంట మండలం కొరుగోరుమిల్లి గ్రామంలోను,పెనుగొండ మండలం ముల్లపర్రు గ్రామంలోనూ ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈనెల 28వ తారీఖున నియోజకవర్గం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై భారీ ర్యాలీ ఉంటుందని శ్రీరంగనాథరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోడూరు జెడ్ పిటిసి గుంటూరి పెద్దిరాజు,తూర్పుపాలెం సర్పంచ్ గుబ్బల ఉషవీరా బ్రాహ్మం,పండితవిల్లూరు ఇళ్లలక్ష్మి చంద్రిక, వైసీపీ నాయకులు జక్కంశెట్టి చంటి, సుంకర సీతారామ్,నల్లిమెల్లి బాబీ రెడ్డి,పిల్లి రుద్ర ప్రసాద్, పోతుమూడి రామచంద్ర రావు,దంపబోయిన బాబురావు,జెంట్రీ శ్రీను, జె. సునీల్ వర్మ, ఏసురత్నం పూరీళ్ల శ్రీను, కేశవరపు గణపతి, కుడిపూడి సుబ్రహ్మణ్యం,పలివెల శ్రీను, సుంకర నాగబాబు, పులిదిండి వెంకటేశ్వర రావు, కుక్కల సూరిబాబు, జక్కంశెట్టి రఘునందన్, భూపతిరాజు శ్రీనివాస్ రాజు,చిటికెన బాబీ, మండల పార్టీ కన్వీనర్లు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులు,వివిధ హెూదా కలిగిన అనుబంధ సంఘాల నాయకులు ,పార్టీ గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమం.



**పోడూరు, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెనుగొండ మండలం తామరాడ, దేవ గ్రామంల్లో మాజీమంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ బుధవారం పల్లె పల్లెకు మన పితాని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు వివరించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేశామని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతులకు భరోసా ఇచ్చామన్నారు. నూరు శాతం అంగవైకల్యం కలిగిన వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే 15 వేలు రూపాయల ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుత్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**గుత్తి ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 22** అనంతపురం జిల్లా గుత్తి పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం సాయంకాలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిఐ రామారావు,ఎస్.ఐ సురేష్ గౌరవ వందనంతో జిల్లా ఎస్పీని స్వాగతం పలికారు.అనంతరం పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

## నేడు బోడుబండకి ఎమ్మెల్యే రాక.. పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని బోడబండ లో పిరమిడ్ ధ్యాన కేంద్రాన్ని పత్తికొండ శాసనసభ్యులు గురువారం ప్రారంభిస్తున్నట్లు ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రు. 60 లక్షలతో పిరమిడ్ ధ్యాన కేంద్రం బోడ బండలో ఏర్పాటు చేయడం హర్షించ తగ్గ విషయం అన్నారు. బోడ బండ లోని కొండ ప్రాంతంలో కీర్తిశేషులు సింగంశెట్టి పుల్లయ్య సతీమణి సింగంశెట్టి అచ్చమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు సింగంశెట్టి గురునాథ్ సతీమణి సింగంశెట్టి జయమ్మ సహకారంతో దాదాపు రు.60 లక్షలు హెచ్చించి నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ పిరమిడ్ ధ్యానం మందిరాన్ని శ్రీశ్రీశ్రీ సదానందగిరి మహారాజ్ వారి సువర్ణ హస్తముతో ఎమ్మెల్యే కేఈ సమక్షంలో ప్రారంభించినట్లు వారు సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ తెలిపారు.

## జోన్ ఆత్మ కమిటీ పాలకవర్గం ఘన ప్రమాణ స్వీకారం



**అన్నవరం అక్టోబర్ 22 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం: శంఖవరం మండలం అన్నవరం హరిహర రిసార్ట్స్‌లో తుని జోన్ ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై, కొత్త సభ్యులను అభినందించారు. సత్యప్రభ మాట్లాడుతూ, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల ఆత్మ కమిటీ సభ్యులు రైతుల అభివృద్ధి కోసం ఒకే కుటుంబంగా పని చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను తెలుసుకుని, సాంకేతిక అవగాహన, శిక్షణ, ప్రదర్శన క్షేత్రాలు, చైతన్య యాత్రలు వంటి కార్యక్రమాల ద్వారా సహాయం చేయడం ఆత్మ కమిటీ బాధ్యతని పేర్కొన్నారు.అలాగే, వాతావరణ మార్పులు, పంటల ఎంపిక, మార్కెటింగ్ వంటి విషయాల్లో రైతులకు సమయానుకూల సమాచారం అందించడం ముఖ్యమని, ఉత్తమ రైతులను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా చూపించాలన్నారు. ఎమ్మెల్యే ఆశాభావంగా, ఆత్మ కమిటీ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మరియు ఎన్‌డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సత్యవరం నుండి పెనుగొండ వెళ్లే నరసాపురం కాలవ గట్టు రోడ్డును త్వరలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం.




ఎమ్మెల్యే పితాని

**పోడూరు, అక్టోబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** సత్యవరం గ్రామం నుండి పెనుగొండ వెళ్లే కాలువ గట్టు రోడ్డును అభివృద్ధి చేస్తామని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని సత్యవరం లో బుధవారం “పల్లె పల్లెకు పితాని” కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజలతో, అధికారులతో కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం కుల, మత, ప్రాంత, పార్టీ భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నదని పితాని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవం, ఆటో సోదరులకు సంవత్సరానికి రూ. 15,000, పింఛన్ రెట్టింపు వంటి హామీలను అమలు చేస్తోందని చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డీఎస్సీ ద్వారా 16000 ఉద్యోగాలు భర్తీలు జరుపుతున్నామని, విద్యా అభివృద్ధికి పూర్తి కట్టుబాటుతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని త్రాగునీటి సమస్య త్వరితగతిన పరిష్కరించేందుకు, అలాగే కొత్త పైపులైన్లు వెయ్యడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు, ఇప్పటికే నియోజకవర్గంలో 75కు పైగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సత్యవరం గ్రామంలో కూడా లో వోల్టే సమస్యను, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను కూడా పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.అలాగే స్మశాన వాటికను, అక్కడికి వెళ్లి రహదారిని కూడా అభివృద్ధి చేస్తామని . డ్రైనేజీ, సీసీ రోడ్లను దశలవారీగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.ప్రతి గ్రామంలోనూ చెత్త సేకరణకు అవసరమైన గ్రీన్ వెహికల్స్ లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఒక్కరూ చెత్తను చెత్త రిక్షాలో మాత్రమే వేయాలని ప్రతి గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన అన్నారు. గ్రామంలో వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుండి ఫిర్యాదు వస్తుంది దానికి కారణమైన సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేశారు.సత్యవరం గ్రామంలోని ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతులు చెయ్యాలని ఆ శాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో ‘రచ్చబండ




ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

**గుత్తి అక్టోబర్ 22,( ప్రజా జ్యోతి న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణంలోని కే యం ఫంక్షన్ హాల్ నందు బుధవారం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి కోటి సంతకాలు భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు సాధారణ ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్లు ఉంది. కానీ అప్పుడే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంటోంది. అందుకే ఏ సమావేశం నిర్వహించినా వైకుంతపాళి ఆడొద్దంటూ ప్రజలను వేడుకుంటు న్నారు. ఏడాదిన్నరలోనే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తోందని, వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబుకు గుబులు పట్టుకుంటోం దన్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుత్తిలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా రచ్చబండ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ తిప్పయ్య స్వామి హాజరయ్యారు. డబ్బు సంపాదన కోసమే కళాశాలలను ప్రైవేట్ పరం ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎంతో మంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని తెలిపారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేశామని, ఇంగ్లిష్ మీడియం తీసుకొ చ్చామన్నారు. పేద పిల్లల చదువులకు అండగా ఉండడం కోసం ‘అమ్మ ఒడి’ పథకాన్ని అమలు చేశామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం, పేదలకు వైద్య విద్య చేరువచేయడం కోసం రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. 20232024 నాటికే ఐదు మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యా యన్నారు. అసలు కళాశాలలే నిర్మించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశారని, కానీ ఇటీవల ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) ఈ కళాశాలల్లో పీజీ సీట్లు మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే పాడేరు, పులివెందుల కళాశాలలను కూడా పూర్తి చేసినట్లు చెప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 10 మెడికల్ కళాళాలలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తుండడం దారుణమన్నారు. చంద్రబాబు డబ్బు సంపాదన కోసమే కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై తెలుగుదేశం పార్టీ మద్దతుదా రుల్లోనూ వ్యతిరేకత ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ప్రజాభిప్రాయం ముందు ఎవరైనా తలవంచాల్సిందేనని, ఈ ప్రభుత్వం మెడలు వంచి చంద్రబాబు తన నిర్ణయం మార్చుకునే వరకు ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలను విజయవంత చేయాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేస్తున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమిస్తు న్నట్లు చెప్పారు. వైసీపీలోని కార్యకర్తలంతా కుటుంబ సభ్యులేనని స్పష్టం చేశారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉండడం వైసీపీకి కొత్తకాదని, ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో ఎక్కడ చూసినా ఎమ్మెల్యేల కనుసన్నల్లో దోపిడీ రాజ్యం కొనసాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు, అనుచరవర్గం డబ్బే పరమావధిగా వెళ్తున్నారని, ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారన్నారు. అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లిక్కర్ మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని, కల్తీ మద్యం తాగి ప్రాణాలు పోతున్న పరిస్థితి ఉందన్నారు. టీడీపీ అనుకూల మీడియాల్లోనూ కథనాలు వస్తున్నాయని, కానీ కూటమి నేతలు వైసీపీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అంతకుముందుకు కోటి సంతకాల సేకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దిశానిర్దేశం చేశారు.

# పిఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


- మండలంలో ఉన్న ప్రవాస భారతీయులు వివరాలను సేకరించి అందజేయాలి
- ఎంపిడిఓ వాసుదేవరావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పిఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపిడిఓ వాసుదేవరావు అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు ( ఎన్నారై ) లను భాగస్వామ్యులను చేసిందన్నారు. పేదల అవసరాలను గుర్తించి వారికి చేయూతను ఇచ్చేందుకు ప్రణాలికలు రూపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. తద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని తెలిపారు. ఈ మేరకు సర్వే నిర్వహించి మండలంలో ఉన్న ఎన్నారై ల వివరాలను సేకరించి కార్యాలయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## నార్పలలో కుటుంబ ఆస్తులపై దౌర్జన్యం..

**బంధువుల చేత అన్యాయం జరిగిందని షేక్ష వలి ఆరోపణ..**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** నార్పల మండలానికి చెందిన షేక్ష్ వలి అనే వ్యక్తి తన కుటుంబ ఆస్తుల విషయంలో తీరని అన్యాయం జరిగిందని, దీనికి తన బంధువులు కారణమని ఆరోపించారు. వివరాల ప్రకారం ౦ షేక్ష్ వలి తాతగారు మహబూబి మరియు నబి రసూల్ దంపతులకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో పెద్ద కుమారుడు సిలర్ సాహెబ్. బొందలవాడ గ్రామంలో ఉన్న 4.50 ఎకరాల పొలము, కోటవీధిలోని నివాస ఇల్లు మహబూబి గారి పేరుమీద ఉండేవని తెలిపారు.2011లో మహబూబి గారు తన పెద్ద కుమారుడు సిలర్ సాహెబ్ గారికి 1.50 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయగా, 2013లో ఆమె మరణించారు. అయితే 2014లో మిగతా వారసులు అయిన ఖాసీంవలి, దాదావలి అనే ఇద్దరు సోదరులు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను తారుమారు చేసి, రెవిన్యూ అధికారుల సహాయంతో మొత్తం 4.50 ఎకరాల భూమిని కాజేశారని షేక్ష్ వలి ఆరోపించారు.అలాగే తన తల్లి నివసిస్తున్న కోటవీధి ఇంటిని కూడా బలవంతంగా ఆక్రమించారని, కుటుంబ సభ్యులను దౌర్జన్యంగా బయటకు పంపించారని తెలిపారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంఆర్ఓ గారు రీ-ఎంక్వైరీ జరిపి, మహబూబి గారికి మొత్తం ఆరుగురు సంతానం ఉన్నారని నివేదికలో పేర్కొన్నారని తెలిపారు. ఇకపోతే, స్థానికంగా విలేకరి పేరుతో తిరుగుతున్న తన బంధువు దాదావలి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బెదిరింపులు ఇస్తున్నారని షేక్ష్ వలి పేర్కొన్నారు. “నాకు అన్ని ఆధారాలు ఉన్నాయి. ఎవరికైనా సందేహం ఉంటే నేను ఆధారాలతో బయటకు వస్తాను. నా ఫోటోలను ఉపయోగించి తప్పుడు ప్రచారం చేయకూడదు,” అని ఆయన అన్నారు. అలాగే, దాదావలి నార్పలలో లేని భూమిని సృష్టించుకుని 807వ సర్వే నంబర్‌లో కేవలం 1.97 ఎకరాల భూమిని 23 ఎకరాలుగా చూపించుకున్నారని కూడా ఆయన ఆరోపించారు.

## మాజీ సీఎం జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సాకే ఓబులేసు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైఎస్ఆర్సీపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని,,, అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్దలు వై. వెంకట్రామిరెడ్డి గారు, వైఎస్ఆర్సీపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతమ్మ గారు, అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దలు పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆదేశాల ప్రకారం అనంతపురం జిల్లా వైఎస్ఆర్సీపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు బుధవారం తాడేపల్లిగూడెం లోని క్యాంపు ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిశారులి. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం గుంతకల్ నియోజకవర్గంలోని పలు విషయాల గురించి చర్చించారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్సీపి నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా సాకే ఓబులేసు మాట్లాడుతూ గౌరవనీయులు, పెద్దలు జగన్మోహనరెడ్డి గారి తండ్రి “వై.యస్.ఆర్”గా సుపరిచితుడైన పెద్దలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2004 నుండి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడు. జగన్మోహనరెడ్డి గారు కడప జిల్లాలోని 2004 ఎన్నికల సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయడం ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాడు.2009 లో కడప లోక్ సభ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2009 సెప్టెంబరులో తన తండ్రి మరణించిన తరువాత, అతను తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని చేపట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. మెజారిటీ శాసనసభ్యులు ఆయనను ముఖ్యమంత్రిగా నియమించాలని మొగ్గ చూపారు. అయితే ఈ ఎంపికను పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ఆమోదించలేదు.తన తండ్రి మరణించిన ఆరు నెలల తర్వాత, అతను ముందుగా వాగ్దానం చేసినట్లుగా, తన తండ్రి మరణ వార్త విని ఆత్మహత్య చేసుకున్న లేదా అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను కలుసుకోవడానికి వెళ్లి ఓదార్పు యాత్ర ( సంతాప యాత్ర) ప్రారంభించాడు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం తన ఓదార్పు యాత్రను విరమించుకోవాలని ఆదేశించింది. ఆ ఉత్తర్వును ధిక్కరించిన అతను హైకమాండ్ తో విభేదించాడు. ఇది తన వ్యక్తిగత విషయమని పేర్కొంటూ ఆయన యాత్రను కొనసాగించాడు. తాను తలపెట్టిన ఓదార్పుయాత్రకు అనుమతి ఇవ్వని కారణంగా కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తో విభేదాల కారణంగా 2010 నవంబరు 29న కడప లోక్ సభ నియోజకవర్గం నుండి లోక్ సభ సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసాడు. ఆయన తల్లి విజయమ్మ కూడా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి రాజీనామా చేసి పార్టీకి కూడా రాజీనామా చేసింది. 45 రోజుల్లోపు కొత్త పార్టీని ప్రారంభిస్తానని 2010 డిసెంబరు 7 న పులివెందుల నుంచి అతను ప్రకటించాడు. 2011, మార్చి 11న అతను తూర్పు గోదావరి జిల్లా లోని జగ్గంపేటలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ) ని స్థాపించాడు.ఆ తర్వాత వైఎస్ఆర్సిపి పార్టీ కడప జిల్లాలో ఉప ఎన్నికలకు వెళ్లి దాదాపు అన్ని స్థానాలను భారీ మెజారిటీతో గెలుచుకుంది. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కడప లోక్ సభ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికను ఎదుర్కొని 5,45,043 ఓట్ల ఆధిక్యతతో జగన్మోహన్ రెడ్డి గెలుపొందాడు.ఆయన తల్లి కూడా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో 85,193 ఓట్ల తేడాతో గెలుపొందింది అన్నారు.

## ఉల్లి రైతుల కష్టాలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

**మద్దతు ధరకు ఉల్లి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం.**

**నేటికీ జమకాని ఉల్లి పంట నష్టపరిహారం డబ్బులు.**

**వైసీపీ పత్తికొండ నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి.**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఉల్లి రైతుల కష్టాలను కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని వైఎస్ఆర్సిపి పత్తికొండ నియోజకవర్గం ఐటీ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం రోజున తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అప్పులు చేసి ఉల్లి పంటను సాగు చేస్తే సరైన ధర లేక రైతులు కుదేలవుతున్నారని ఆయన తెలియజేశారు.బహిరంగ మార్కెట్లో మాత్రం ఉల్లి ధర కిలో 20 రూపాయలు పలుకుతుంటే మార్కెట్ యార్డ్ నందు కనీస మద్దతు ధరకు కూడా ప్రభుత్వం కొనడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.ఉల్లి పంటను మద్దతు ధరకు కొనడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తెలియజేశారు.ఉల్లి పంటకు కనీసం మద్దతు ధర రూ 3000 ప్రకటించి కొనుగోలు చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందని ఆయన తెలియజేశారు.ఉల్లి పంట సాగు చేసిన రైతులకు హెక్టారు రూ 50,000 చొప్పున ప్రభుత్వం పంట నష్ట పరిహారం ప్రకటించిన కూడా నేటికీ ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క పంటకు మద్దతు ధరలు ప్రకటించినా ఏ పంటను మద్దతు ధరలకు కొనుగోలు చేయడం లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉల్లి,సజ్జ,టమోటా పంటలకు సరైన ధరలు లేక రైతులు పండించిన పంటను తక్కువ ధరలకు అమ్ముకొని నష్టపోతున్నారని ప్రాసెసింగ్ యూనిట్ పనులు ప్రారంభం కాలేదని ఆయన తెలియజేశారు.ఈ విధంగా రైతులపై పెనుబారం పడడంతో కోలుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేల్కొని రైతులను ఆదుకోవాలని తెలియజేశారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com